


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 12 | అక్టోబర్ | 2025 | పేజీలు : 20


# రానున్న రోజుల్లో ఏటూర్ నాగారం మున్సిపాలిటీ ఏర్పాటు

ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

కోటి రూపాయల నిధులతో నిర్మించనున్న వెజ్ . నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క



ఏటూర్ నాగారం అక్టోబర్ 11మేజర్ న్యూస్ : గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ తయారు చేసుకోవాలని, మాస్టర్ ప్లాన్ ద్వారానే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర

మిగతా 2లో..

## సూర్య కథనానికి స్పందించిన విద్యుత్ అధికారులు

విద్యుత్ వైర్లకు ఆనుకొని ఉన్న చెట్లను కొట్టేసిన విద్యుత్ అధికారులు

రెండు మూడు రోజులలో కరెంట్ పోల్‌ను పెట్టిస్తానని హామీ ఇచ్చిన కరెంట్ ఏఈ

సూర్య దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపిన స్థానిక ప్రజలు




5 లో



## మందకొడిగా మద్యం టెండర్లు

4లో..

## ధాన్యం కొనుగోళ్లలో కోటి ఎనభై ఆరు లక్షలు స్వాహా

నకిలీ రైతుల పేర్లు సృష్టించి ప్రభుత్వ నిధులను దోచుకున్న వైనం

తనిఖీల లో నివ్వరపోయే నిజాలు



2 లో



5 లో

## విద్యార్థులలో ఉన్న సామర్థ్యాలను వెలికితీయాలి

కమాండింగ్ ఆఫీసర్ వింగ్ కమాండర్ శ్రీ ఆశిష్ ధనకే

## ఫారెస్ట్ బీటు ఆఫీసర్ సస్పెండ్

4లో

## ఇద్దరు చిన్నారులు బావిలో పడి మృతి

లభ్యమైన మృతదేహాలు .... గ్రామంలో విషాద ఛాయలు



2 లో



## కృష్ణా జలాలను ఎట్టి పరిస్థితుల్లో వదులుకోం

కృష్ణలో నీటిని ఆంధ్ర ప్రదేశ్ కు ఇచ్చేందుకు ఒప్పుకున్న బీఆర్ఎస్

హరీష్ రావు తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

8 లో

## సైబర్ మోసాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎస్పీ సుధీర్ రామానాథ్ కేకన్

### జిల్లా ప్రజలకు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ (సూర్య): సైబర్ మోసాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహబూబా బాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామానాథ్ కేకన్ తెలిపారు. సోషల్ మీడియా, మ్యాట్రిమోనియల్ సైట్లలో వివాహ వాగ్దానాల పేరుతో పెట్టుబడి మోసాలు డిజిటల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్, ను నమ్మవద్దన్నారు.

**మోసగాళ్ల పద్ధతి:** ఆకర్షణీయమైన ప్రొఫైళ్ళను మ్యాట్రిమోనియల్ సైట్లు సోషల్ మీడియాలో ఎన్ ఆర్ ఐ, వ్యాపారులు లేదా విదేశాలలో ఉన్న ప్రొఫెషనల్స్ సృష్టిస్తారు.తరచూ సంప్రదిస్తూ, భావోద్వేగపూర్వకంగా నమ్మకం సంపాదించి, వివాహ వాగ్దానం చేస్తారు.నమ్మకం పొందిన తర్వాత క్రిప్టో, ఫారెక్స్, స్టాక్స్, స్టార్ట్-అప్స్ ఎగుమతి వ్యాపారం వంటి లాభదాయక పెట్టుబడులు పెట్టమని ప్రలోభపెడతారు.నకిలీ యాప్ లు లేదా వెబ్సైట్లు చూపించి మొదట చిన్న మొత్తంలో లాభాలు చూపిస్తారు.పెద్ద మొత్తాలు పెట్టిన తర్వాత యాప్/వెబ్సైట్ మూసివేయబడుతుంది లేదా మోసగాడు అదృశ్యమవుతాడన్నారు.

**ప్రజలకు సూచనలు**

నిర్ధారించని సోషల్ మీడియా లేదా మ్యాట్రిమోనియల్ ప్రొఫైళ్ళ ద్వారా వచ్చిన వివాహ ప్రతిపాదనలను జాగ్రత్తగా పరిశీలించాలా న్నారు.వ్యక్తిగత గుర్తింపు కుటుంబ నేపథ్యం మొదలైన వివరాలను స్వతంత్రంగా ధృవీకరించుకోవాలన్నారు.భావోద్వేగాల పేరుతో లేదా వివాహ వాగ్దానాలపై ఆధారపడి ఎప్పటికీ పెట్టుబడులు పెట్టవద్దన్నారు.ఏ పెట్టుబడి ప్లాట్ఫారమ్లు అయినా ఆర్థిక సంస్థలు లేదా అధికారిక వనరులతో ధృవీకరించలన్నారు. వ్యక్తిగత, బ్యాంక్, ఆర్థిక వివరాలు ఆన్లైన్లో తెలియని వ్యక్తులతో పరిచయాలు పంచుకోవద్దన్నారు.సైబర్ నేరాల బారిన పడినవారు 1930, డయల్ 100, సంబంధిత పోలీస్ స్టేషన్ లేదాwww.cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

## ఇద్దరు చిన్నారులు బావిలో పడి మృతి

### లభ్యమైన మృతదేహాలు

### గ్రామంలో విషాద ఛాయలు



కొత్తగూడ అక్టోబర్ 11 ( మేజర్ న్యూస్ ( సూర్య): దసరా పండగ అని అమ్మమ్మ,తాతయ్య ఇంటికి వచ్చిన కొడుకు కొడుకు, బిడ్డ కొడుకు, ఇద్దరు చిన్నారులు వ్యవసాయ బావిలో పడి మృతి చెందిన ఘటన కొత్తగూడ మండలం ఎంచగూడెంలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. అమ్మమ్మ నర్సమ్మ,తాతయ్య సారయ్య ఇంటి దసరా పండగకి వచ్చిన మనుమడు, మనుమరాలు రావడంతో సంతోషంగా ఉన్న కుటుంబ సభ్యులు అందరు వారి బంధువులు చనిపోవడంతో వేరే గ్రామానికి వెళ్లారు. ఇటుకాల నర్సయ్య-స్వాతి కొడుకు ఇటుకాల రీతిక్ (10), నర్సయ్య సోదరి అనిత శ్రీనివాస్ కొడుకు జతిక్ (9) లు ఇద్దరు ఇంటివద్ద ఉన్నారు. వీరు కనిపించకపోవడంతో ఇంటి పక్కల ఉన్నవారు వెతకడం మొదలుపెట్టారు. ఇంటి పక్కనే ఉన్న వ్యవసాయ బావి వద్ద బహిర్భూమి కి వెళ్లిన చిన్నారులు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందారు. బావి వద్ద చెప్పులు బట్టలు ఉండడంతో గ్రామస్తులు వెతకడంతో మొదట ఇటికాల రితిక్ అనే బాలుడి మృతదేహం లభ్యమైంది. సంఘటన స్థలానికి చేరుకున్న కొత్తగూడ ఎస్ఐ రాజ్ కుమార్ స్వయంగా రంగంలోకి దిగి గ్రామస్తుల సహాయంతో వెతుకగా మరో బాలుడు జతిన్ మృతదేహం కూడా లభ్యమైంది.ఇద్దరు చిన్నారులు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# రానున్న రోజుల్లో ఏటూర్ నాగారం మున్సిపాలిటీ ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి..



పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.శనివారం ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఒక కోటి రూపాయల నిధుల తో నిర్మించనున్న వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఏటూరు నాగారం ప్రాంతం గతంలో చిన్న పల్లె టూరిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిందని ప్రస్తుత కాలంలో రెవెన్యూ డివిజన్ గా, 5 మండలాలకు కేంద్రంగా రెండు రాష్ట్రాలకు సరిహద్దుగా, ప్రధాన కేంద్రంగా నిలిచిందని, దీనిని దృష్టిలో ఉంచుకొని మండల కేంద్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. ఏటూరు నాగారం కేంద్రంగా ఉండటంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి అనేకమంది ప్రజలు తమ రోజువారి అవసరాల కోసం ఈ ప్రాంతానికి వస్తున్నారని ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కూరగాయల మార్కెట్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.గతంలో ఏటూరు నాగారం ములుగు రెండు ప్రాంతాల మధ్య బస్సు డిపో విషయంలో సమస్య తలెత్తిందని ఈ విషయంపై సంబంధిత అధికారులతో రవాణా శాఖ మంత్రితో చర్చించి ఏటూర్ నాగారం ప్రాంతంలో బస్ డిపో ఏర్పాటు చేస్తున్నామని, ములుగు ప్రాంతంలో బస్ డిపో ఏర్పాటు చేయడం ద్వారా కేవలం బస్సులు ములుగు ప్రాంతానికి వచ్చి హన్మకొండకు తిరుగు ప్రయాణం అవుతాయని, ఏటూరు నాగారం లో బస్ డిపో నిర్మాణం చేయడం ద్వారా ప్రతి బస్సు ఏటూరు నాగారం రావడం ద్వారా చుట్టుపక్కల ఉన్న ఐదు మండలాలకు ఇక్కడి ప్రజలకు ఇతర రాష్ట్రాలకు వెళ్లే ప్రయాణికులకు అనుకూలంగా ఉంటుందని ఏడున్నర కోట్ల రూపాయలతో ఇక్కడ బస్ డిపో ఏర్పాటు కు శంకుస్థాపన చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఏటూరు నాగారం నుంచి గోదావరి నది వరకు రెండున్నర కోట్ల రూపాయలతో సీసీ రోడ్డు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అందరి సహకారంతో ఏటూరు నాగారం ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని, రానున్న రోజులలో మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏటూరునాగారంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని దానికి సంబంధించిన నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ములుగు, ఏటూర్ నాగారం టౌన్ కేంద్రాలుగా ఉన్నాయని ఈ కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని దానిలో భాగంగానే ఏటూరు నాగారం లో వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం కోసం గత ఎనిమిది నెలల ప్రయత్నాలు చేసి చివరికి వెజ్ నాన్ వెజ్ మార్కెట్కు నేడు శంకుస్థాపన చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. రాబోయే రోజుల్లో పూర్తిస్థాయిలో గ్రౌండ్, స్విమ్మింగ్ పూల్ వంటి అభివృద్ధి పనులను చేపడతామని అన్నారు. స్థానిక మంత్రి ధనసరి అనసూయ సీతక్క చొరవతో సింగరేణి సంస్థ నుంచి ప్రత్యేక నిధులతో ఈ మార్కెట్ నిర్మాణం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో కోటి ఎనభై ఆరు లక్షలు స్వాహా



హనుమకొండ, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లాలోని శాయంపేట, కమలాపూర్ మండలాల్లో భారీ వరి కొనుగోలు మోసం బట్టబయలు అయింది. గత నాలుగు రోజులుగా విజిలెన్స్ అండ్ ఇన్ఫోర్స్మెంట్ అధికారులు నిర్వహించిన సోదాలలో నివ్వరపోయే నిజాలు బయట పడ్డాయి. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో పౌర సరఫరాల శాఖ విజిలెన్స్ అండ్ ఇన్ఫోసిమెంట్ ఎస్పి శశిధర్ రాజు వివరాలు వెల్లడించారు. కమలాపూర్, శాయంపేట వరి ధాన్యం కొనుగోలులో జరిగిన అక్రమాలపై గత ఐదు రోజులుగా పౌర సరఫరాల అధికారులు, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు నిర్వహించిన తనిఖీలలో విస్తుపోయే నిజాలు బయట బయటకొచ్చాయన్నారు. సాంబశివ రైస్ మిల్లు యాజమాని బెజ్జంకి శ్రీనివాస్ 12 మంది నకిలీ రైతుల పేర్లు సృష్టించి వారు 278 ఎకరాల భూమిని సాగు చేసినట్టు చూపించి దాదాపు కోటి ఎనభై ఆరు లక్షల రూపాయలు స్వాహా చేసినట్లు వెల్లడించారు. నకిలీ వివరాల ఆధారంగా 8049.6 క్వింటాల వరి కొనుగోలు చేసినట్లు చూపించారని కానీ ఒక్క వరి గింజ కూడా కొనుగోలు చేయలేదని చెప్పారు. శ్రీనివాస్ తో పాటు నకిలీ వివరాలు సృష్టించడంలో బండ లలిత సహకారం అందించారని, ప్రైవేట్ ట్యాబ్ ఆపరేటర్ అధికారుల లాగిన్ వివరాలు వాడి తప్పుడు ఎంట్రీలు చేసినట్లు తెలిపారు. అలాగే శాయంపేట ఐకెపి పిపిసి ఇన్చార్జ్ హైమావతి తన అధికారిక ట్యాబ్ ను ఇతరులకు ఇచ్చి తప్పుడు ఎంట్రీలకు అనుమతి ఇచ్చారని, కాత్రపల్లి ఐకెపి పిసిసి ఇన్చార్జి అనిత తప్పుడు రికార్డుల సృష్టించడానికి సహకరించారని పేర్కొన్నారు. ఏవో గంగా జమున, ఏఈఓ లు అర్చన, సుప్రియ లాగిన్ వివరాలు ఇచ్చి నిబంధనలను ఉల్లంఘించారని, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ సుధాటి రాజేశ్వరరావు 27 ట్రక్ చిట్లకు నకిలీ రవాణా చార్జీలు వసూలు చేశారని అన్నారు. ఇలా ప్రభుత్వ నిధులను కాజేసిన వారి పై భారతీయ న్యాయ సంహిత ద్వారా క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. అక్రమంగా ప్రభుత్వ నిధులను దోచుకున్న కోటి 86 లక్షల రూపాయలను రికవరీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో విజిలెన్స్ అండ్ ఇన్ఫోసిమెంట్ అడిషనల్ ఎస్పీ ప్రభాకర్, సీఐ సైదులు పాల్గొన్నారు.

# అల్లం బాలకిషోర్ రెడ్డి ఔదార్యం

## ఎంబిబిఎస్ విద్యార్థినికి రూ.50 వేలు

## వృద్ధాశ్రమానికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేత

గీసుగొండ అక్టోబర్11 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని దశ్రుతండా కు చెందిన కేలోత్ స్రవంతి 2025 నీట్ పరీక్ష లో ఉత్తమ ర్యాంక్ సాధించడంతో రిమ్స్ ఆదిలాబాద్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు





సంపాదించింది.కాగా నిరుపేద కుటుంబానికి చెందిన స్రవంతికి కళాశాల ఫీజు కోసం ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి రూ.50 వేలు ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు.అలాగే ఈ నెల 24న బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో అనాధ వృద్దులకు ప్రతీ సంవత్సరం జరిగే పండుగ సందర్భంగా అల్లం బాల కిషోర్ రెడ్డి తన వంతుగా వృద్ధాశ్రమానికి రూ.10 వేలు ఆర్థికసాయం సంస్థ కో ఆర్డినేటర్ ముస్కు రజిత,అనుమాండ్ల రమ కు అందచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరగోని రాజకుమార్,రడం భరత్,కేలోత్ స్వామీ చౌహన్,బాధవత్ చెంద్రభాన,సింహాద్రి నాయక్ పాల్గొన్నారు.

# గురుకుల ఉపాధ్యాయుల పై పని భారాన్ని తగ్గించాలి

## టి.ఎస్.యు.టి.ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి సుజన్ ప్రసాదరావు

వరంగల్ అక్టోబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య): గురుకుల ఉపాధ్యాయుల పై పని భారాన్ని, మానసిక ఒత్తిడిని తగ్గించాలని టి.ఎస్.యు.టి.ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి సుజన్ ప్రసాదరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లాలోని పలు గురుకుల విద్యాలయాలను సందర్శించి వారి సమస్యల పరిష్కారానికి టి.ఎస్.యు.టి.ఎఫ్ కట్టుబడి ఉందని, నిరంతరం పోరాడుతున్నదని హామీ ఇచ్చారు. మైనారిటీ వెల్ఫేర్ సొసైటీలో విద్యార్థుల నమోదును పెంచటంలో పూర్తి బాధ్యత ఉపాధ్యాయులదేనని ఒత్తిడి పెంచడం, లేని పక్షంలో శాఖాపరమైన చర్యలకు ఉపక్రమించడం సరి కాదన్నారు.అన్ని సొసైటీల్లో 100% ప్రిన్సిపాల్, 70% జెఎల్, పిజిటి పోస్టులు ఇన్సర్వీస్ పదోన్నతుల కోటాగా నిర్ణయించాలని, నెల మొదటి తేదీనే వేతనాలు ఇవ్వాలని, 010 హెడ్ ఆఫ్ అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రమకు తగిన వేతనం ప్రాతిపదికన పారిటీ స్కేల్స్ అమలు చేయాలని, ఇతర ఉపాధ్యాయులతో సమానంగా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, మెడికల్ రీయింబర్స్మెంట్ సౌకర్యం కల్పించాలని, కేర్ టేకర్, డిప్యూటీ



వార్డెన్లను ప్రత్యేకంగా నియమించి నైట్ డ్యూటీల నుండి మినహాయింపు నివ్వాలని అన్నారు. అన్ని గురుకుల విద్యాలయాలకు శాశ్వత భవనాలు, స్టాఫ్ క్వార్టర్స్ నిర్మించాలని, కాంట్రాక్ట్, గెస్ట్, పార్ట్ టైం, ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు బేసిక్ పే మరియు 12 నెలల వేతనం ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఎస్.ఎ.రవూఫ్, జిల్లా కార్యదర్శి నామోజు శ్రీనివాస్, ఆడిట్ కమిటీ సభ్యులు పోశాల కుమారస్వామి, ఖిలా వరంగల్ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రామరాజు, నర్సింహారావు, వరంగల్ మండల ప్రధానకార్యదర్శి బదావత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో ఎన్టీపీసీ ఆధ్వర్యంలో మెగా దోమతెరల పంపిణీ కార్యక్రమం

ములుగు రూరల్, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ సూర్య : సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్టీపీసీ దక్షిణ విభాగం, లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ వివేకానందపురం, లయన్స్ క్లబ్ ములుగు సంయుక్త ఆధ్వర్యం లో మండలంలోని సర్వాపురం, అంకన్నగూడెం, పెగడపల్లి గ్రామాల్లో వెయ్యి కుటుంబాలకు శనివారం మెగా దోమతెరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్టీపీసీ దక్షిణ విభాగం మానవ వనరుల చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్.ఎన్. పాణిగ్రాహి, విశిష్ట ఆతిథులుగా లయన్స్ క్లబ్ ఫౌండేషన్ ఏరియా లీడర్ దీపక్ భట్టాచార్జీ, లయన్స్ జిల్లా గవర్నర్ డాక్టర్ చంద్ర శేఖర్ ఆర్యలు హాజర య్యారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ ప్రతినిధులు మాట్లా డుతూ ఈ సంవత్సరం రూ.38 లక్షల విలువైన 5 వేల దోమతెరలను తెల ంగాణ వ్యాప్తంగా పంపిణీ చేస్తున్నామని, అందులో భాగంగా ములుగు మండ లంలో వెయ్యి దోమతెరలను అందజేస్తున్నామని తెలిపారు. లయన్ దీపక్ భట్టాచార్జీ మాట్లాడుతూ గత 11 ఏళ్లుగా ములుగు జిల్లాలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా 320ఎఫ్ వైస్ గవర్నర్లు సుధాకర్ రెడ్డి, హరికిషన్ రెడ్డి, ములుగు క్లబ్ అధ్యక్షుడు దొంతిరెడ్డి శ్రీనివాస్, డాక్టర్ అళ్ళెం అప్పయ్య, రేవూరి రమణ రెడ్డి, పింగళి నాగరాజు, సుంకరి రవి, మెరుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# అక్టోబర్ 14న రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలి

ములుగు టౌన్, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ సూర్య : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంలో హైకోర్టు స్టే ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తూ అక్టోబర్ 14న రాష్ట్ర బంద్ను విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా యూత్ అధ్యక్షుడు తోటకూరి శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు. ములుగు జిల్లా కేంద్రంలో మల్లంపల్లి మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జింక వేణు ఆధ్వర్యంలో జరిగిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ హైకోర్టు ఇచ్చిన స్టే బీసీలపై తీవ్రమైన అన్యాయం. కోర్టులు, వ్యవస్థలు బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నా యన్నారు. ఈ దురన్యాయానికి వ్యతిరేకంగా రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు అన్నీ కలసి బంద్ను జయప్రదం చేయాల న్నారు. రిజర్వేషన్ల కోసం బీసీలు ఎన్నో త్యాగాలు చేశారని, సాధించు కున్న హక్కులను ఎవరూ లాక్కోలేరని పేర్కొన్నారు. రిజర్వేషన్లు తిరిగి అమలులోకి వచ్చేంతవరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నాయకులు పల్లెబోయిన సంతోష్, మురారి విజయ్, గంధం కార్తీక్, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ జట్టుకు టీ షర్ట్ ల అందజేత



ములుగు టౌన్, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్ శనివారం ములు గు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో యువసేన క్రికెట్ జట్టు క్రీడాకారులకు టీ-షర్టు పంపిణీ చేశారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఏటూరునాగారం మండలంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్లో యువసేన జట్టు ప్రతిభ చాటుతూ విజేతగా నిలిచి, ములుగు మండలానికి మంచి పేరును తీసుకురావాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు, పోలీసు సిబ్బంది, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# 13న చలో కలెక్టరేట్ విజయవంతం చేయాలి

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంథని చిరంజీవి మాదిగ



కాటారం, అక్టోబర్ 11, మేజర్ సూర్య న్యూస్: సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై దాడి చేసిన లాయర్ పై దేశంద్రోహం కేసు నమోదు చేయాలని కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ కోరారు. చీఫ్ జస్టిస్ పై దాడి జరగడం దారుణమని దాన్ని ఖండిస్తూ ఈ నెల 13న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద చలో కలెక్టరేట్ కార్యక్రమం చేపడుతున్నామన్నారు.ఈ కార్యక్రమానికి మండలంలోని దళిత సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.జస్టిస్ గవాయ్ పై దాడియత్నం కేసు నిందితుడిని కఠినంగా శిక్షించాలన్నారు.



## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిని పరామర్శించిన మంత్రులు ఉత్తమ్, సీతక్క ఎమ్మెల్యే నాగరాజులు

### దొంతి కాంతమ్మ చిత్రపటానికి పూలమాల వేసిన మంత్రులు ఉత్తమ్, సీతక్క, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

హనుమకొండ టౌన్, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ సూర్య: నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే , ఎఐసిసి సభ్యులు దొంతి మాధవ రెడ్డి తల్లి దొంతి కాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి , రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క ) , ఎంపీలు, ఎమ్మెల్సీలు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి పరామర్శించారు.



# మందకోడిగా మద్యం టెండర్లు

### జిల్లాలో 61 షాపులకు టెండర్ల ప్రక్రియ
### జిల్లాలో 57 దరఖాస్తులు
### శనివారం ఒక్క రోజే 34 దరఖాస్తులు
### ఈ నెల 18 న చివరి తేదీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11,మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రంలో 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు రెండేళ్ల కాలానికి వైన్ షాపుల లైసెన్స్ కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన టెండర్ల ప్రక్రియ మహబూబాబాద్ జిల్లా లో మందకొడిగా సాగుతోంది. సెప్టెంబర్ 26న టెండర్లు ప్రారంభమైనా దరఖాస్తు గడువు ఈ నెల 18తో ముగుస్తున్నప్పటికీ, ఆశించిన స్థాయిలో దర ఖాస్తులు దాఖలు కాలేదు. మహబూబాబాద్ జిల్లా లో 61 మద్యం షాపుల దరఖాస్తుల స్వీకరణ కోసం ఎక్సైజ్ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది.జిల్లా మొత్తం 61మద్యం షాపులకు గాను ఇప్పటివరకు కేవలం 57 దరఖాస్తులు మాత్రమే దాఖలయ్యాయి. జిల్లా వ్యాప్తంగా మద్యం షాపుల లైసెన్సుల దరఖస్తుల స్వీకరణ కోసం ఎక్సైజ్ శాఖ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తోంది. దరఖాస్తులు చేసుకునే వారికి అవసర మైన సలహాలు,సూచనలు ఇవ్వడానికి ఎక్సైజ్ శాఖ అధికా రులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నా రు. రాష్ట్రంలోని ఏ మద్యం షాపు కైనా దరఖాస్తు చేసుకునే విధంగా ఆన్లైన్





ద్వారా దరఖాస్తుదారులకు తగిన సమాచారం అందుబాటులో ఉంచినట్లు మహబూబాబాద్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జీ.చిరంజీవి తెలిపారు.

### డ్రా లో లక్కీ పర్సన్ కోసం

జిల్లాలో 61 మద్యం షాపులకు ఎక్సైజ్ అధికారులు డ్రా పద్ధతిలో తీయనున్నారు. అయితే టెండర్ దాఖలు చేసే వ్యాపారులు లక్కీ పర్సన్ పేరులో బలం ఉన్న వారిని వెతుకుతున్నారు.పేరులో బలంతోపాటు ముహూర్త బలం ఉన్న రోజే టెండర్ దాఖలు చేయాలని కొందరు నిశ్చయించుకున్నారు. శనివారం నుండి మంచి ముహూర్తాలు ఉండడంతో సిండికేట్ దరఖాస్తులకే మొగ్గ

### గత టర్మ్ మద్యం టెండర్ దరఖాస్తుకు ఫీజు రూ. 2లక్షలు ఉండగా ఈసారి టెండర్లలో

దరఖాస్తు ఫిజు రూ 3లక్షలు కు పెంచింది. డ్రాపద్ధతి లో షాపు దక్కకపోతే ఒక్కో దరఖాస్తుకు చెల్లించే రుసుము కోల్పోవాల్సి వస్తోంది. అదే గ్రూపు గా ఏర్పడితే భాగస్వామ్యం తో వాటా దక్కుతుందన్నది. వ్యాపారుల ఆలోచన.ఈ క్రమంలో ఈసారి వ్యాపారులు అవే ఎత్తుగడ లు వేస్తున్నారు. ఒక్కో గ్రూప్ లో 5 నుంచి 20 మంది వరకు ఉంటుండగా కొన్ని చోట్ల వందల సంఖ్యలో గ్రూపుగా ఏర్పడేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. రుసుము కూడా ఎక్కువగా ఉండటంతో చాలా మంది గ్రూపులుగా ఏర్పడి దరఖాస్తులు వేసేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. సిండికేట్ గా ఏర్పడి దరఖాస్తులు వేయడం వల్ల ఒక చోట కాక పోతే మరోచోట కలిసి వస్తుందనే వ్యూహం తో వ్యాపారులు ముందుకెళ్తున్నారు.

## ఫారెస్ట్ బీటు ఆఫీసర్ సస్పెండ్

నల్లబెల్లి, అక్టోబర్ 11, మేజర్ న్యూస్, సూర్య: నల్లబెల్లి మండలం గోవిందాపురం ఫారెస్ట్ బీటు అధికారి శోభన్ బాబు పోడు దారులతో కుమ్మక్కై అడవిని నరికి కొత్తగా పోడు చేయించడంలో ప్రమేయం ఉన్నట్లు అభియోగాలపై గురువారం సస్పెండ్ చేశారు. నర్సంపేట ఎస్ఆర్వో రవికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం కొందరు పోడు రైతుల నుండి మాట్లాడి నగదు ఇచ్చినట్లు వాంగ్మూలం తీసుకోవడంతో పాటు విచారణ జరిపి, జిల్లా అటవీశాఖ అధికారి అనూజ్ అగర్వాల్ కు నివేదిక సమర్పించారు. అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి బీటు అధికారి శోభన్ బాబును విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ప్రసిద్ధ రామప్ప ను సందర్శించిన జర్మనీ దేశస్థులు





వెంకటాపూర్(రామప్ప) అక్టోబర్11మేజర్ న్యూస్ సూర్య: ములుగుజిల్లా వెంకటా పూర్ మండల కేంద్రం లోని పాలంపేటలోగళ ప్రపంచగుర్తింపుపొందిన రామప్ప దేవాలయాన్ని జర్మనీ దేశానికిచెందిన డానియల్,ఒలివ, సైనియాలు రామప్ప దేవాలయాన్నిశనివారం సందర్శించగా వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్ర సాదాలు అందజేశారు. అనంతరం గైడ్ విజయ్ కుమార్ ద్వార రామప్ప చరిత్ర,శిల్పకళా నై



పుణ్యంగూర్చి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామప్ప టెంపుల్ బాగుందని శిల్పకళా నైపుణ్యం అద్భుతమని కొనియాడారు.అనంతరం రామప్పసాగర్ లో బోటింగ్ చేశారు.

### రామప్పదేవాళయాన్ని సందర్శించిన ఆంధ్ర ప్రదేశ్ మాజీ డిజిపి

సుప్రసిద్ధ రామప్ప దేవాలయాన్ని ఆంధ్రప్రదేశ్ మాజీ డిజిపి(జే.వి)రాములు శనివారం సందర్శించ గా.ఆళయ అర్చకులు సతీష్ శర్మ, ఉమా శంకర్లు వారిని సాదరంగా ఆహ్వానించి వారిచే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అంద జేశారు. అనంతరం డిజిపి రాములుకు వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు శాలువాతో సత్క రించగా. ఆలయ గైడ్ విజయ్ కుమార్ డీజీపీకి ఇౌట్టజూడ ఆలయ చరిత్ర మరియు శిల్పకళా వైభవంగూర్చి వివరించారు.

# ప్రతిరోజు మెనూ ఖచ్చితంగా పాటించాలి

**సైన్స్ లాబ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను తనిఖీ చేసినకలెక్టర్**

**విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం**

**చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద**







నల్లబెల్లి దుగ్గొండి, అక్టోబర్ 11 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రతిరోజు మెనూ ఖచ్చితంగా పాటించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శనివారం దుగ్గొండి మండలంలోని గిర్నిబావిలో గల మహాత్మ జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల వసతి సదుపాయాలు, విద్యార్థులకు అందుతున్న భోజనం, తరగతుల నిర్వహణ, హాజరు పట్టికలు, విద్యా ప్రమాణాలు, శుభ్రత వంటి అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకున్నారు. వసతి గదులు, డైనింగ్ హాల్, తరగతి గదులు, మరుగుదొడ్ల పరిస్థితులు గురించి అడిగి వివరాలు తీసుకున్నారు.విద్యార్థులకు మంచి భోజనాన్ని వంట సరుకులను ఎప్పటికప్పుడు పండ్లు కూరగాయలు తాజాగా ఉండాలి వంటగది ఆయిల్, పప్పు వంటకు సంబంధించినవి నాణ్యతను ఉండేలా చూడాలని అన్నారు. భోజన నాణ్యతను పరిశీలించి ప్రతిరోజు మెనూ ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్నం భోజనం చేశారు. వసతి గృహంలో అమర్చిన ఫిర్యాదుల పెట్టెను తెరచి ఫిర్యాదులను పరిశీలించారు.సైన్స్ ల్యాబ్ కావాలని విద్యార్థులు కోరగా వెంటనే ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండుటకు చదువుతోపాటు క్రీడలు కూడా ఆడాలని, విద్యార్థుల కొరకు బాస్కెట్ బాల్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, మండల ప్రత్యేక అధికారి జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాసరావు తాహసిల్దార్, ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సూర్య కథనానికి స్పందించిన విద్యుత్ అధికారులు





నర్సంపేట,అక్టోబర్ 11 మేజర్ న్యూస్ ( సూర్య ) : వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని రాంనగర్ కాలనీలో విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉండడంతో దానిపై '' ప్రమాదకరంగా విద్యుత్ మెయిన్ వైర్లు '' ప్రత్యేక కథనాన్ని సూర్య పేపర్లో ప్రచురించడంతో స్పందించిన విద్యుత్ అధికారులు ఉదయాన్నే లైన్ మెన్ రాజు హెల్పర్ కృష్ణ, నవీన్ పంపించి ప్రమాదకరంగా ఉన్న చెట్టు ను నరికించడం జరిగింది. విద్యుత్ ఏఈ విజయ్ భాస్కర్ సూర్యతో ఫోన్ లో మాట్లాడుతూ రెండు మూడు రోజులలో విద్యుత్ స్తంభాన్ని కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.దీనితో విద్యుత్ అధికారులకు సూర్య దినపత్రికకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



రెండు మూడు రోజులలో స్తంభాన్ని ఏర్పాటు చేపిస్తాం నర్సంపేట కరెంటు ఏఈ : విజయ్ భాస్కర్



నిన్న సూర్య దినపత్రికలో ''ప్రమాదకరంగా మెయిన్ కరెంట్ వైర్లు'' అనే కథనం స్పందించిన కరెంట్ ఏఈ విజయ్ భాస్కర్ సూర్య రిపోర్టర్ రవితేజ తో ఫోన్లో మాట్లాడుతూ ఇప్పుడు చెట్లు కొట్టించామని రెండు మూడు రోజులలో స్తంభాన్ని కూడా ఏర్పాటు చేసి ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.



# విద్యార్థులలో ఉన్న సామర్థ్యాలను వెలికితీయాలి

**- కమాండింగ్ ఆఫీసర్ వింగ్ కమాండర్ శ్రీ ఆశిష్ ధనకే**

వర్ధన్నపేట అక్టోబర్ 11 మేజర్ న్యూస్ సూర్య : విద్యార్థులలో ఉన్న సామర్థ్యలను వెలికితీయడం తో ఎరు భవిష్యత్లో వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దవచ్చని.. ఎన్సిసి క్యాడెట్ల మైక్రోలైట్ విమాన శిక్షణ 4టి ఎయిర్ స్క్వాడ్రన్ కమాండింగ్ ఆఫీసర్ వింగ్ కమాండర్ శ్రీ ఆశిష్ ధనకే అన్నారు. శనివారం వ ర్ధన్నపేట ప్రభుత్వం ఉన్నత పాఠశాల విద్యార్థులు25 మందికి మామునూరు ఎయిర్ ఫీల్ ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో ఎన్సిసి మెడెట్లకు మైక్రో ఎయిర్ క్రాఫ్లో ప్రయాణింప చేసి గగన విహారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్సిసి ద్వారా విద్యార్థులు క్రమశిక్షణతో పాటు ఉన్నత విలువలు నేర్చుకోని భవిష్యత్లో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎన్సిసి ఆఫీసర్ నిమ్మ మనుజేందర్రెడ్డి, సర్జెంట్ రెడ్డి, సార్టెంట్ రాయ్, సర్టెంట్ సుమన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాయిత శ్రీనివాస్ అభినందించారు.



## వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్ కు ఘన స్వాగతం



ములుగు టౌన్, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ సూర్య : ఛత్తీస్గఢ్ నుండి హైదరాబాద్ వెళ్తున్న మార్గంలో తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్ల హుస్సేన్ను ములుగు జిల్లా కేంద్రంలో ఘనంగా స్వాగతించి, శాలువాతో సత్కరించారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలతో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగ అధ్యక్షుడు వంగ రవి యాదవ్ ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా హుస్సేన్ కి, ఆయన బృందానికి భోజన వసతులు కల్పించగా, ములుగులో అందించిన ఆతిథ్యం ఎంతో ఆహ్లాదకరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు రియాజ్ మీర్జా, ములుగు మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ షకీల్ అహ్మద్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.డి. హాజీ పాషా, జిల్లా సీనియర్ నాయకులు ఎం.డి. జాఫర్ పాషా, మీర్జా ఫయాజ్, మొహమ్మద్ రఫత్, ఏబీఎస్ ముకురం, ఎం.డి. జానీ, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్లపైముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శ చేయడం మూర్ఖత్వం

### కాంగ్రెస్ పార్టీ మాజీనియోజక వర్గ యూత్ అధ్యక్షులు

### చెరుకు పల్లి శ్రీకాంత్ రెడ్డి



జెడిమల్లంపల్లి, అక్టోబర్ 11( మేజర్ న్యూస్ సూర్య): ఈరోజు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి లోజరిగిన భారీ బహిరంగ సభ లో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ గారు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రం లో బీసీలకు మేమెంతో మాకంత అన్నట్లు దేశం లోనే మొదటిసారిగా రేవంతన్న చొరవ తో ప్రజా ప్రభుత్వం లో కులగనన చేసి జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో వాటా కల్పిస్తే హైకోర్టు లో రెండు వారాల గడవు తో స్టే ఇస్తే ఓర్చుకోలేని పార్టీలు బి.ఆర్.ఎస్.మరియు బీజేపీ పార్టీలు నాయకులు సంబరాలు చేసుకోవడం పట్ల ఆంతర్యం ఏంటో రాష్ట్ర ప్రజలకు తెలుపాలని కాంగ్రెస్ పార్టీనియోజక వర్గ మాజీ యూత్ అధ్యక్షులు చెరుకు పల్లి శ్రీకాంత్ రెడ్డి ప్రశ్నించారు. బి ఆర్ ఎస్, బి జె పి పార్టీలు బీసీల రిజర్వేషన్ కువ్యతిరేకం అని కుండబద్దలు కొట్టినట్లు అర్థం అవుతుందని, బీసీలకు 42% రిజర్వేషన్ స్థానిక సంస్థ ఎన్నికల్లో కల్పిస్తూ ఎన్నికలకు వెళ్ళాలని నిర్ణయం తీసుకోవడ.

## కాటారం పోలీస్ స్టేషన్ లో స్వచ్ఛభారత్



కాటారం, అక్టోబర్ 11, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో డి.ఎస్.పి సూర్యనారాయణ, పోలీస్ సిబ్బంది శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం పోలీస్ సిబ్బందితోపాటు డి.ఎస్.పి స్వచ్ భారత్ చేస్తుండడంతో ప్రజలు ఆసక్తిగా తిలకించారు. పోలీస్ స్టేషన్ ఆవరణ, కాంపౌండ్ వాల్ పై నా పేరుకుపోయిన చెట్ల గుబురులను, పొదలను తీసివేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో డిఎస్పి శుభ్రం చేస్తున్న తీరును అక్కడివారిని ఆలోచనలో పడేసింది. తను పోలీసు ఉన్నత అధికారి అయినప్పటికీ తోటి సిబ్బందితో కలిసి పని చేయడం పట్ల పోలీస్ స్టేషన్ కి వచ్చిన మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగార్జున రావు, ఎస్ ఐ శ్రీనివాస్, ఎస్సై 2 రాజశేఖర్, ఎస్సై 3 మానస, కానిస్టేబుల్, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరాలయానికి పోటెత్తిన భక్తులు

### కాలసర్ప, శని నివారణ పూజలు నిర్వహించిన భక్తులు

కాళేశ్వరం అక్టోబర్ 11 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి





ఆలయం లో అనుబంధ దేవాలయమైన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి , నవగ్రహాల వద్ద భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి కాలసర్ప, శని నివారణ పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి గర్భగుడిలో అభిషేక పూజలు నిర్వహించారు. దీంతో ఆలయ పరిసరాలు గోదావరి తీరంలో భక్తుల కోలాహలం నెలకొంది.

## విద్యుత్ సేవల్లో అంతరాయం ఏర్పడొద్దు

### - ఎన్పీడీసీఎల్ సీఈ ఆపరేషన్ రాజు చౌహాన్

### - ములుగు నుంచి మల్లంపల్లి 33కేవీ విద్యుత్ లైన్ ప్రారంభం



ములుగు టౌన్, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ సూర్య : వినియోగదారులకు విద్యుత్ సేవల్లో అంతరాయం కలుగొద్దని ఎన్పీడీసీఎల్ సీఈ ఆపరేషన్ రాజు చౌహాన్ సూచించారు. ములుగు నుంచి మల్లంపల్లి వరకు నూతన 33కేవీ విద్యుత్ లైన్ ను శనివారం ఆయన ప్రారంభించారు. ప్రస్తుతం ప్రారంభించిన విద్యుత్ లైన్ మల్లంపల్లికి సరఫరా చేయనుండగా పాత లైను రాంచం ద్రాపురం, కొడిశెలకుంట గ్రామాలకు సరఫరా కానుంది. ఈ సందర్భంగా సీఈ మాట్లాడుతూ.. నూతన లైన్ ప్రారంభంతో వినియోగదారులకు లో వోల్టేజీ సమస్య తీరనుం దన్నారు. ప్రజలకు నిత్యం మెరుగైన సేవలు అందించేందుకు విద్యుత్ అధికారులు, సిబ్బంది పనిచేస్తున్నారని పేర్కొన్నారు. శ్రమకోర్చి నూతన లైన్ పనులు చేసిన సిబ్బందికి అభినందనలు తెలి పారు. ఈ కార్యక్రమంలో ములుగు, భూపాలపల్లి ఎస్ఈ ఆప రేషన్ మల్చూర్ నాయక్, డిఈ ఆపరేషన్ పులుసం నాగేశ్వ రరావు, ఏడిఈ వేణుగోపాల్, ఏఈ బానోత్ రవి, సిబ్బంది పాల్గొన్నారు.



## ధన్ ధాన్య కృషి యోజన రైతుకు ఎంతో మేలు

### ఏఎంసీ చైర్మన్ పంతకాని తిరుమల

కాటారం, అక్టోబర్ 11, మేజర్ సూర్య న్యూస్:కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధన ధాన్య కృషి యోజన పథకం రైతులకు ఎంతో మేలు చేకూరుస్తుందని కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ను శనివారం ఉదయం 10.30 నిమిషాలకు ప్రధాని మోది ప్రారంభం చేయగా, కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య హాజరయ్యారు. ఈ పథకం కింద అధునాతన పంటలను రైతులు పండించాలని, వ్యవసాయ, పశు సంవర్ధక , మత్స్య పంటలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అధిక లాభాలు ఆర్జించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి కార్యదర్శి ఎండి షరీఫ్ ,ఏఎంసీ డైరెక్టర్ పిల్లమారి రమేష్ రైతులు పాల్గొన్నారు.

# ఒకే గ్రామంలో ఇద్దరు మహిళలు మృతి

### పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

వెంకటాపూర్ (రామప్ప) అక్టోబర్ 11 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలో శనివారం ఉదయం తెల్లవారుజామున ఇద్దరు మహిళలు మృతిచెందారు. మండల కేంద్రానికి చెందిన అన్నెబోయిన సరోజన 50 బానోత్ రమ 55సం: ఒకే రోజు ఇరువురు మహిళలు అతి తక్కువ సమయం లో మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుము కున్నాయి. ఒకే గ్రామంలో ఇద్దరు మహిళలు మృతి చెందడంతో గ్రామస్తులు అధిక సంఖ్యలో వారి పార్థివ దేహాలను సందర్శించి నివాళులు అర్పించారు.కాగా గ్రామస్థులకథనం ప్రకారం ఈ మరణాలకు గుండెపోటే కారణమై ఉండొచ్చు అని అనుకుంటున్నారు. మృతులకుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు సందర్శించి నివాళులర్పించారు .సందర్శించిన వారిలో గ్రామకమిటి అధ్యక్షులు నర్ర భద్రయ్య ,మాజీ మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ చంటి భద్రయ్య ,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రామిండ్ల రాజేందర్ , మాజీ సర్పంచులు మెడబోయిన అశోక్ , సాధయాదగిరి,గడ్డమీది దేవేందర్ , ఎండి రహిమొద్దిన్ మాజీ ఎంపీటీసీలు దగ్గు ప్రభాకర్ రావు , గాజుల శ్రీనివాస్ ,సీనియర్ నాయకులు ఆకుల



తిరామయ్య , శెట్టి శ్రీధర్ , చిగురు దేవేందర్ , మంద రవి చిట్టిమల్ల ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించిన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



### తెలంగాణ నుండి ఎంపికైన అయిన జిల్లా లో జనగామ ఒకటి

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ సూర్య: వ్యవసాయ ఉత్పాదకత పెంపు, నీటిపారుదల సౌకర్యాల మెరుగుదల, రైతులకు సులభతర రుణాల కల్పన మొదలగు అంశాల తో రూపొందించిన ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకానికి దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన 100 జిల్లాల్లో అమలు చేసేందుకు ఢిల్లీ నుండి వర్చువల్ గా దేశ





ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పథకాన్ని శనివారం ప్రారంభించారు ఈ ప్రారంభ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని కలెక్టరెట్ లోని కాన్ఫెరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, వ్యవసాయ, అనుబంధ శాఖ అధికారులు, పిఎసిఎస్ చైర్మన్, సీఈవో, సంఘ సభ్యులు, ఆయిల్ ఫెడ్ అధికారులు, ఐకేపీ మహిళలు, అన్ని మండలాల నుండి రైతులు వీక్షించారు.

# సమత కాలేజీలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



తొర్రూర్,అక్టోబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు మండల కేంద్రంలోని సమత జూనియర్ కళాశాలలో ఆదివారం ప్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ఎంఈఓ బుధారపు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని తిలకించారు. అక్కడ ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమములో సమత విద్యాసంస్థల సొసైటీ డైరెక్టర్ రామ్ రెడ్డి,అధ్యాపకులు లకుంట్ల వీరన్న,చిల్లా రామకృష్ణ,రాజమౌళి, విశ్వాస్ రెడ్డిగువ్వ లక్ష్మయ్య, అశోకు,రవీందర్,రఘుపతి,యాకాంబరం,రమేష్, మురళి,వినయ్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కానిస్టేబుల్ నిర్వాకం

### పెళ్లి అయిన సంవత్సరానికి మరో అమ్మాయిని ఇంటికి తీసుకొని వచ్చిన వైనం

### భార్య తరుపు కుటుంబికులు నిలదీయడంతో పరారు

### న్యాయం చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో భార్య పిర్యాదు



మంగపేట, అక్టోబర్ 11, సూర్య(మేజర్ న్యూస్): పెళ్లి అయిన సంవత్సరాని మరో యువతీని ప్రేమించానని ఓ కానిస్టేబుల్ ఇంటికి తీసుకొని వచ్చిన ఘటన వెలుగులోకి వచ్చింది. గ్రామస్థుల కథనం ప్రకారం మండలంలోని దోమేడ గ్రామానికి చెందిన తోలేం శేఖర్ ములుగు జిల్లా కేంద్రంలో బేటాలియన్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడని. ఏడాది క్రితం అదే గ్రామానికి చెందిన ఓ అమ్మాయిని పెళ్లి చేసుకుని జీవనం సాగిస్తున్న క్రమంలో, మరో అమ్మాయిని ప్రేమించానని చెప్పి ఏకంకా ఇంటికి తీసుకొని రావడంతో భార్యతో పాటు, భార్య తరుపు కుటుంబికులు కంగుతిన్నారు. ఇదేంటని గ్రామస్థుల సమక్షంలో నీలదీయడంతో కానిస్టేబుల్ పరారు అయినట్టు తెలిపారు. పెళ్లి చేసుకున్న అమ్మాయి, ప్రేమించిన అమ్మాయి, కానిస్టేబుల్ ఈ ముగ్గురు ఒకే గ్రామంకి చెందిన వారు కావడం ఆశ్చర్యంకి గురిచేస్తుంది. పెళ్లి చేసుకుని తమ కూతురికి అన్యాయం చేశాడని, పోలీస్ ఉన్నతాదికారాలు సైతం స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నట్టు తెలిపారు.

# 20 ఏళ్ల కల..

### 9వ వార్డులో కొత్త కరెంట్ పోల్





పరకాల, అక్టోబర్ 11,: పరకాల మున్సిపాలిటీ 9వ వార్డులోని ఐడియా ఆఫీస్ ప్రాంతంలో వాహనదారులు, కాలనీవాసులు ఇన్నేళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యకు శనివారం ముగింపు పలికింది. గత 20 ఏళ్లుగా ఎన్నో ప్రయత్నాలు జరిగిన కరెంట్ పోల్ ఏర్పాటు కాలేదు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ, మాజీ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి ఆధ్వర్యంలో కొత్తగా విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో సరిగ్గా కరెంట్ స్తంభం లేకపోవడంతో రహదారి పొడవున చీకటి వ్యాపించి, రాత్రి సమయాల్లో వాహనదారులు, నడిచే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ప్రమాదాల ముప్పు ఎక్కువగా ఉండేది. ఈ నేపథ్యంలో కౌన్సిలర్ పూర్ణచారి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, సంబంధిత శాఖల సమన్వయంతో చివరికి ఈ పనిని సాకారం చేసారు.‘ఎంతో మంది ప్రయత్నించిన సాధ్యం కాలేదు. కానీ మా కౌన్సిలర్ పట్టు వదలకుండా సుసాధ్యం చేశారు,‘ అంటూ పూర్ణచారికి కాలనీవాసులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు

# నాణ్యమైన విద్యను అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం



**గుత్తి కోయ గూడ ల్లో ప్రాథమిక పాఠశాల భవనాల ప్రారంభోత్సవం**

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



తాడ్వాయి అక్టోబర్ 11మేజర్ న్యూస్ సూర్య: నాణ్యమైన విద్యను అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.శనివారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం లోని కొండపర్తి క్రాస్ చేన్నాపురం తోగు వద్ద 3 లక్షల నిధులతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనంను,లవ్వాల స్టేజి జలగలంచ వద్ద 3 లక్షల నిధులతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనంను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జలగలంచ, చేన్నాపురం తోగు గుత్తి కోయ గూడెం రిజర్వ్ ఫారెస్ట్ లో ఉండటం ద్వారా కొన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అయినప్పటికీ గుత్తి కోయ పిల్లలకు చదువు అందించాలనే ముఖ్య ఉద్దేశంతో ప్రాథమిక పాఠశాలలను నిర్మించి ప్రారంభించడం జరిగిందని తెలిపారు.త్వరలోనే అందరికీ సోలార్ లైట్స్ ఏర్పరచడం జరుగుతుందని దాదాపు ఈ 53 గుత్తి కోయ హాబిటేషన్లో సర్వే నిర్వహించి సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. జలగలంచ ప్రాంతం రహదారికి పక్కనే ఉన్నందున పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని పిల్లలను ఎట్టి పరిస్థితుల్లో రోడ్డు వైపు వెళ్ళనివ్వకుండా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ పాఠశాలల ఏర్పాటులో సహకరించిన జిల్లా అధికారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అనంతరం గుత్తి కోయ చిన్నారులతో మంత్రి ముచ్చటించడంతో చిన్నారుల్లో ఉత్సాహం ఉప్పొంగింది.ఈ కార్యక్రమంలో డి పి ఓ దేవ్ రాజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లి దేవేందర్ ముదిరాజ్, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లక్ష్మి పటేల్, మాజీ సర్పంచ్ సునీల్ దొర ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.









## నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ సూర్య: బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి తల్లి రేగూరి రంగమ్మ శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రంగమ్మ పార్దివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివా ళులు అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆమె మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో పరకాల నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణా జలాలను ఎట్టి పరిస్థితుల్లో వదులుకోం



హనుమకొండ, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ సూర్య, కృష్ణా నదీ జలాలను వదులుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దంగా లేదని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇటీవల నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి చనిపోగా ఎమ్మెల్యే దొంతిని పరామర్శించేందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డి శనివారం హనుమకొండ కు వచ్చారు. దొంతిని పరామర్శించిన అనంతరం మంత్రి సీతక్క తో కలిసి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా నదిలో నికర జలాలైనా, మిగులు జలాలైనా వరద జలాలైనా సరే తెలంగాణ కు చెందాల్సిన నీటి వాటాలో ఒక చుక్క నీరు కూడా వదులుకునేది లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయమై కృష్ణా జల వాదాల ట్రిబ్యునల్ లో మన వాదనలు గట్టిగా వినిపించనున్నామన్నారు. కృష్ణలో 512 టీఎంసిల నీటిని ఆంధ్ర ప్రదేశ్ కు ఇచ్చేందుకు బీఆర్ఎస్ ఒప్పుకుందని మంత్రి తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఉత్తగా ఉన్నా తెలంగాణ లో అత్యధిక వరి పంట పండిందన్నారు. గోదావరి , కృష్ణాలో మోసం జరిగిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

సాగు నీటి ప్రాజెక్ట్ ల విషయంలో హరీష్ రావు తెలంగాణ ప్రభుత్వాన్ని బదనాం చేయడం సరికాదన్నారు. కృష్ణా, గోదావరి నీటి హక్కును కాపాడుకునే చిత్తశుద్ది తెలంగాణ ప్రభుత్వానికి ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే తెలంగాణ రాష్ట్రానికి మేలు జరుగుతుందన్నారు. సమావేవంలో ఎంపి బలరాం నాయక్, ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి, కేఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి , సిరిసిల్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటించాలి

## అధిక దిగుబడులను సాధించాలి

## జిల్లా కలెక్టర్ సత్య శారద

## ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన

## ప్రారంభోత్సవ ప్రత్యక్ష ప్రసారం

## వీక్షించిన జిల్లా కలెక్టర్



గీసుగొండ అక్టోబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య)రైతులు ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని,శాస్త్రవేత్తల సూచనలు పాటిస్తూ అధిక దిగుబడులు పొందాలని జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అన్నారు.శనివారం మండలంలోని కొనాయమాకుల రైతువేదికలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రసంగ ప్రత్యక్ష ప్రసారం చేశారు.ఈ కార్యక్రమం భారత ప్రభుత్వ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ, మత్స్యశాఖ,సహకార మంత్రిత్వశాఖ, వ్యవసాయ పరిశోధన మరియు విద్యా శాఖ,ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వశాఖ పశుసంవర్ధక,పాల ఉత్పత్తుల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో న్యూఢిల్లీ లోని పూసా పరిశోధన కేంద్రంనుండి ప్రసారం చేశారు.ప్రత్యక్ష ప్రసారంలో ప్రధాన మంత్రి మాట్లాడుతూ పప్పు దినుసులలో ఆత్మనిర్భరత కోసం మిషన్, ఏఐఎఫ్ క్రింద 1068 ప్రాజెక్టులు, పశుసంవర్ధక శాఖ క్రింద 18 ప్రాజెక్టులు, మత్స్యశాఖ క్రింద 09 ప్రాజెక్టులు, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల క్రింద 16 ప్రాజెక్టులు ప్రారంభించినట్లు తెలిపారు.10,000 రైతు ఉత్పత్తిదారు సంఘాలలో 50 లక్షల మంది రైతులను సభ్యులను చెయ్యడం,నేచురల్ ఫార్మింగ్ నేషనల్ మిషన్ కింద 1,00,000 మంది రైతులకు సర్టిఫికేషన్ చెయ్యడం, 4275 మైత్రిస్ (గ్రామీణ భారతంలో బహుళ సేవల పశు సాంకేతిక నిపుణులు) సర్టిఫికేషన్ చెయ్యడం,కంప్యూటరైజేషన్ కోసం 10,000 కంటే ఎక్కువ బహుళ ప్రయోజన ఏం.పాక్స్ మంజూరు చెయ్యడం,10,000 కంటే ఎక్కువ పాక్స్ పాల,మత్స్య సహకార సంఘాలను స్థాపన/బలోపేతం చెయ్యడం,10,000 కంటే ఎక్కువ ప్యాక్స్ లను ప్రధాన మంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలుగా పిఎంకె ఎస్ కే ఎస్ మరియు కామన్ సర్వీస్ సెంటర్లుగా సిసిఎస్ గా మర్చి వ్యాపార విస్తరణకు తోడ్పడడం లాంటి ఎన్నో కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, వ్యవసాయ,గ్రామీణాభివృద్ధి మంత్రి,రాజీవ్ రంజన్ సింగ్ (లాలన్ సింగ్),మత్స్య, పశుసంవర్ధక,పాల ఉత్పత్తుల మంత్రి, శ్రీ రామ్నాథ్ ఠాకూర్,వ్యవసాయ,రైతు సంక్షేమ శాఖ రాష్ట్ర మంత్రి భగీరథ్ చౌదరి, వ్యవసాయ,రైతు సంక్షేమ శాఖ రాష్ట్ర మంత్రి పాల్గొన్నారు.ఈ ప్రత్యేక్ష ప్రసర కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆధునిక లాభ దాయకమైన సాగు పద్ధతులపై అవగాహన పెంచుకోవాలన్నారు.వ్యవసాయ అనుబంధ శాఖల అధికార్ల సల హాలు, సూచనలు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలన్నారు. అధికారుల సూచనలతో రైతులు అన్ని రకాల మెలకువలు పాటించి నాణ్యమైన పంటల దిగబడును సాధించాలని రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ,డా.ఎం.బాలకృష్ణ,శ్రీనివాస రావు,నీరజ,బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ పుష్పలత,ఆర్ ఏ ఆర్ ఎస్ శాస్త్రవేత్త డా. ఎం. మధు,ఏ డి ఏ వర్ధన్నపేట నర్సింగం గీసుగొండ తహసీల్దార్,ఎంపీవో,ఏవో ,అన్ని మండలాల వ్యవసాయ,వెటర్నరీ,ఉద్యాన అధికారులు,సీఈవో లు ఎఫ్ పి ఓ లు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.





# బాలికలు అన్ని రంగాలలో ముందుండాలి

చిట్యాల, అక్టోబర్ 11 మేజర్ న్యూస్: బాలికలు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ జయప్రద అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ గురుకుల పాఠశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం వేడుకలు పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ జయప్రద మాట్లాడుతూ ప్లాస్టిక్ ని తగ్గించి కాటన్ బ్యాగులు, ఇత్తడి స్టీల్, రాగి బాటిల్ లను వాడాలన్నారు. ఇండ్ల పరిసర కాళీ ప్రదేశాలలో కూరగాయలు, పెరటి తోటలు పెంచడం వల్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయి అన్నారు. సేంద్రియ ఎరువులు వాడి కూరగాయలు, పండ్లు, ఆకుకూరలను ఉపయోగించినట్లయితే వివిధ రకాల వ్యాధులను అరికట్టవచ్చునని చెప్పారు. బాలికలు విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత స్కిల్ డెవలప్మెంట్, వంట పని, ఆటలు, క్రీడలలో పాల్గొంటూ ముందుండాలని పేర్కొన్నారు .సమతుల ఆహారం తీసుకుంటూ, బయట వారి మోసపూరిత మాటలు నమ్మవద్దని టీచర్స్ తల్లిదండ్రులు చెప్పిన మాటలు విని నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాలని ప్రతిజ్ఞ






చేయించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ విద్యాలయ ఇన్చార్జ్ రజిత, అంగన్ వాడి టీచర్లు సంధ్యారాణి, భాగ్యలక్ష్మి, ఉమా, సుజాత, భాగ్యమ్మ అరుణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



రాయపర్తి,అక్టోబర్ 11(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన కందికట్ల కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కృష్ణయ్యతో కలసి చదువుకున్న (1993-1994) పదో తరగతి చదువుకున్న మిత్రులు శనివారం తమ మిత్రుని కుటుంబాన్ని పరామర్శించి 11వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కందికట్ల యాకయ్య, శ్రీనివాస్, విజయ్, వాసు,మహేందర్ రెడ్డి, సత్యం రాంబాబు, మోహన్ రావు,వీరభద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ పై ఆసక్తి ఉన్న యువతకు గొప్ప అవకాశం

వర్ధన్నపేట అక్టోబర్ 11మేజర్ న్యూస్ సూర్య: క్రీడాలపై అసక్తి ఉన్న యువత కేంద్ర ప్రభుత్వం మేర యువ భారత్ వరంగల్ కేంద్రం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వర్ధన్నపేట, రాయపర్తి మండలాల బ్లాక్ లెవల్ స్పోరట్స్ మీట్ సద్వినియోగం చేసుకోవాలని మాజీ బ్లాక్ కో-ఆర్డినేటర్ నవీన్యాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 15 నుంచి 29 సంవత్సరాల యువత ఈ నెల 12,13 తేదిలలో 9502126384, 9505496034 నెంబర్ల ద్వారా రిజిస్ట్రేషన్ (నమోదు ) చేసుకోవాలని అన్నారు. ఎలాంటి ఎంట్రి ఫ్రీజ్ లేదురు. తదుపరి ఈ రెండు రోజుల క్రీడా పోటీల తేదీలను మరో ప్రకటనలో తెలుపుతామని మాజీ బ్లాక్ కో-ఆర్డినేటర్ నవీన్యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రింద తెలిపిన విధంగా స్పోరట్స్ మీటు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏ గ్రూప్ ఈవెంట్లు:1. పురుషులకు కబడ్డి (7 సభ్యుల టీం)2 మహిళలకు టగ్ ఆఫ్ వార్ తాడు గుంజే ఆట (8 సభ్యుల టీం)బి. వ్యక్తిగత ఈవెంట్లు 83 అండ్ 4 పురుషులు, మహిళలకు అథ్లెటిక్స్(100 మీటర్స్ పరుగు వందెం) త్ అండ్ 6, పురుషులకు, మహిళలకు బ్యాడ్మింటన్ ( షటిల్ సింగిల్స్) ఈవెంట్స్ ఉంటాయి అని ఈ అవకాశాన్ని రెండు మండలాల యువత సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం వారు గెలుపొందిన విజేతలకు ట్రోఫి, మెడల్, అభినందన పత్రం రన్నర్స్ కి మెడల్, అభినందన పత్రం ప్రోగ్రాంలో భాగస్వామలు అయిన వారందరికి పత్రాలు అందుకోవాలని నియమ నిబంధనలు వర్తిస్తాయని తెలిపారు.

# రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలతో అందరూ సుఖశాంతులతో ఉండాలి

### భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్

### నేరేడుపల్లిలో రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ

భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 11 మేజర్ న్యూస్ సూర్య: రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ అన్నారు. భూపాలపల్లి మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో గౌడ కులస్తులు ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి శనివారం భూపాలపల్లి సీఐ నరేష్ గౌడ్, జిల్లా గౌడ



సంఘం అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ లు హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గౌడ కులస్తుల ఇలవేల్పు రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామా ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలన్నారు. ఆలయ నిర్మాణం పూర్తి చేయాలని ఆయన సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు వేముల మొగిలి గౌడ్,ఉపాధ్యక్షులు వేముల శ్రీనివాస్ గౌడ్, రేణుక ఎల్లమ్మ గుడి కమిటీ చైర్మన్ పబ్బ దామోదర్ గౌడ్, వైస్ చైర్మన్ శ్రీపతి తిరుపతి గౌడ్, కార్యదర్శి వేముల రాజేందర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి కంకటి




రాజవీర్ గౌడ్,తెలంగాణ గౌడ సంఘం జిల్లా కార్యదర్శి మామిండ్ల శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు పెరుమాండ్ల తిరుపతి గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్, శ్రీపతి సదయ్య గౌడ్, పబ్బ ఓదెల గౌడు, మల్లు గౌడ్, పొన్నం రాకేష్ గౌడ్, పబ్బ శ్రీనివాస్ గౌడ్, పొన్నం ఉమేష్ గౌడ్, బత్తిని ఓదెలు గౌడ్ కులస్తులందరూ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.



# రామప్పలో 4వ రోజు వరల్ హెరిటేజ్ వాలంటీర్స్ 2025 క్యాంపు

వెంకటాపూర్(రామప్ప) అక్టోబర్11 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో యునెస్కో గుర్తింపు పొందిన రామప్పలో వరల్ హెరిటేజ్ వాలంటరీ క్యాంపెయిన్ నాలుగవ రోజు కొన సాగుతోంది.హెరిటేజ్ క్యాంపెయిన్ లో భాగంగా శనివారం ఉదయం యోగ తరగతులు నిర్వహించారు. తర్వాత ప్రొఫెసర్ పాండు రంగారావు రినవేషన్ అండ్ రెస్టోరేషన్ ఆఫ్ కాకతీయ మాన్యుమెంట్స్ క్లాస్ తీసుకున్నారు.తర్వాత ప్రొఫెసర్ వి.రమణమూర్తి ఎన్ఐటి ప్రొఫెసర్ సివిల్ ఇంజనీరింగ్ హస్పెట్స్





ఇన్ హెరిటేజ్ మెంట్మెంట్స్ అనే అంశం మీద క్లాస్ తీసుకున్నారు.తర్వాత టూరిజం డెవలప్మెంట్ ఇన్ తెలంగాణ అనే అంశం మీద అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ క్లాస్ తీసుకున్నారు.తర్వాత వాలం టీర్స్ అందరూ రామప్ప దేవాలయంలో పేరిణి రంజిత్ కుమార్ గజ్జెల బృందం వారిచే పేరిణి నృత్యం,పేరిణి లాస్యం ప్రదర్శించారు.ఈ ప్రదర్శనను వాలంటీర్స్,జర్మనీకి చెందిన ఆరుగురు విదేశీయులు,రామప్ప టెంపుల్ కు వచ్చిన టూరిస్టులందరూ నృత్యాన్ని చూసి బాగా ఎంజాయ్ చేశారు.



# సమాజ సేవే లక్ష్యంగా ఆర్‌ఎస్‌ఎస్ పనిచేస్తుంది



### ఖండ కార్యవాహ సిరికొండ విజ్ఞన్ రావు

### ఘనంగా రేగొండలో స్వయంసేవకుల పథసంచలన్

రేగొండ, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ (సూర్య): సమాజ సేవే లక్ష్యంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) పనిచేస్తుందని ఆర్‌ఎస్‌ఎస్ ఖండ కార్యవాహ సిరికొండ విజ్ఞన్ రావు తెలిపారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం రేగొండ మండల కేంద్రంలో పథసంచలన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవకులు భారీ ఎత్తున పాల్గొని క్రమశిక్షణతో కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో స్వయంసేవకులను ఉద్దేశించి సిరికొండ విజ్ఞన్ రావు మాట్లాడుతూ.. భారతదేశాన్ని తమ మాతృభూమిగా భావించే ప్రజల ప్రయోజనాలను





రక్షించడమే ఆర్‌ఎస్‌ఎస్ ఆశయమన్నారు. సమాజం, దేశ సేవ లక్ష్యంగా డా. హెడ్గేవార్ ఈ సంస్థను ప్రారంభించారని తెలిపారు. ఈ విజయదశమి సందర్భంగా ఆర్‌ఎస్‌ఎస్ 100 ఏళ్లు పూర్తి చేసుకుంటుండగా, దేశవ్యాప్తంగా శతజయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కోట్లాది స్వయంసేవకులు నిస్వార్థ సేవ దిశగా పనిచేస్తూ సమాజ పరిమార్పు దిశగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పంచ పరివర్తన్ లక్ష్యాన్ని సాధించేందుకు సంస్థ నిరంతరం ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ఎడునూతుల నిశిధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి రెడ్డి, జిల్లా కార్యవ బుర్ర సదయ్య గౌడ్, శారీరక ప్రముఖ్ సురేందర్ రెడ్డి, పార్లమెంటరీ కో-కన్వీనర్ ప్రసాద్ రావు, గ్రామ వికాస్ జిల్లా కార్యవ చిన్నపు రెడ్డి, రేగొండ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్, కొత్తపల్లిగోరి మండల అధ్యక్షుడు విష్ణు, ప్రధాన కార్యదర్శి రాజు, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూపాలపల్లి కోల్ బెల్టు లో సోలార్ జిఎం సీతారామం పర్యటన

### సోలార్ ప్రాజెక్టు పరిశీలన అధికారులతో సమావేశం

భూపాలపల్లి టౌన్ అక్టోబర్ 11 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి కోల్ బెల్టు లో సోలార్ జిఎం సీతారామం పర్యటించారు. శనివారం సింగరేణి సోలార్ జిఎం బి. సీతారామం భూపాలపల్లి ఏరియాలోని 10 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టును పరిశీలించారు . అదేవిధంగా నూతనంగా చేపట్టబోయే 10 మెగావాట్ల స్థలాన్ని, పరికరాలను, ప్రాజెక్టు కావలసిన సలహాలు సూచనలు అధికారులకు వివరించారు. అదేవిధంగా, భూపాలపల్లి ఏరియా





జనరల్ మేనేజర్ కార్యాలయంలో , ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా,బీ. సీతంరామంను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించూ మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఏటీఎం ఈ అండ్ ఎం మాల ఎర్రన్న, ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి .బి అప్పారావు, ఎస్ ఇ ఎఈ అండ్ ఎం సోలార్, డివై ఎస్ ఈజి. వేణు, గోపినాథ్, ఎలక్ట్రికల్ ఇంజనీర్, ఫారెస్ట్ అధికారి, రాహుల్ లు పాల్గొన్నారు.

## ఉత్తమ్ కుమార్ రెడ్డి కి స్వాగతం పలికిన ఎమ్మెల్యే నాగరాజు



వర్ధన్నపేట అక్టోబర్ 11 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర భారీనీటి పారుదలశాఖ మత్రి ఉత్తమ్కుమార్‌రెడ్డి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి ఇటీవల మృతి చెందడంతో పరమర్శించడాకి జిల్లాకు వచ్చిన సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే పార్టీ కార్యకర్తలతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య, పోలేపల్లి బుచ్చిరెడ్డి, మేడిపల్లి మధన్ గౌడ్, వీసం సురేందర్ రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

## నిరుపేద వైద్య విద్యార్థికి ఆర్థిక సహాయం

### సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధ బోయిన స్వామి కుమారులు



తాడ్వాయి అక్టోబర్ 11మేజర్ న్యూస్ సూర్య : సమ్మక్క సారాలమ్మ ప్రధాన పూజారి సిద్దబోయిన స్వామి కుమారులు సిద్దబోయిన రోహిత్, రుతిక్ లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వైద్య విద్యా ఎంబిబిఎస్ లో సిటు వచ్చిన నిరుపేద విద్యార్థి మేడారం గ్రామానికి చెందిన మండపు లక్ష్మి రాజు కి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు రావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి, ఆదివాసీ నాయకపోడ్ ములుగు జిల్లా ప్రెసిడెంట్ గుండ్ల రాజు, డబ్బా సంబశివరావు, మండపు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## పలు వివాహ వేడుకలకు హాజరైన కార్పొరేటర్



గీసుగొండ అక్టోబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ మహానగర పాలక సంస్థ 16వ డివిజన్ పరిధిలోని పలు వివాహ వేడుకలకు కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి చల్లా కానుకలు అందజేశారు.



## స్తంభాన్ని ఢీకొట్టిన టాటా మ్యాజిక్ త్రుటిలో తప్పిన ప్రమాదం



వెంకటాపురం, నూగూరు అక్టోబర్ 11, సూర్య మేజర్ న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని వీరభద్రవరం ఆయిల్ బంకు సమీపంలో శనివారం టాటా మ్యాజిక్ వాహనం అదుపు తప్పి రహదారి పక్కనున్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ప్రమాదం సమయంలో విద్యుత్ సరఫరా ఉన్నప్పటికీ అదృష్టవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరగలేదు. బ్రేకులు ఫెయిల్ కావడంతో వాహనం వ్యవసాయ మోటార్ లైన్ స్తంభం, ట్రాన్స్ఫార్మర్ను ఢీ కొట్టింది. డ్రైవర్ ఒక్కరే వాహనంలో ఉండగా కిందికి దూకడంతో స్వల్ప గాయాలతో బయటపడడం జరిగింది. సమాచారం అందిన వెంటనే వెంకటాపురం విద్యుత్ శాఖ సిబ్బంది అక్కడికి చేరుకుని విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. టాటా మ్యాజిక్ వాహనంపై నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని విద్యుత్ శాఖ అధికారులు తెలియజేయడం జరిగింది

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ ఉద్యమకారులు



రాయపర్తి, అక్టోబర్ 11(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు తాళ్లపల్లి మధారు మనుమడు ఇటివల అనారోగ్యంతో మరణించగా శనివారం బాధిత కుటుంబాన్ని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ మండల అద్యక్షులు ఎనగందుల శ్యామ్ సుందర్ పరామర్శించి ఓదార్చారు మదార్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ కారుల ఫోరమ్ ప్రధాన కార్యదర్శి రావు రాజిరెడ్డి .జిల్లా ఉపాధ్యక్షులు సుదగాని వెంకటేశ్వర్లు .మండల ఆర్గనైజర్ ముత్యం రవి,మండల సహాయ కార్యదర్శి ఊడుగుల వెంకన్న,గిద్దె వెంకన్న,కునుసోత్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం భద్రగిరి ప్రదక్షిణలో శ్రీ రామ హనుమ భక్తులు పాల్గొనాలి



### శ్రీరామదాసు భక్తమండలి వ్యవస్థాపకులు రామదాసు తిరుపతి

గణపురం,రూరల్ అక్టోబర్ 11 మేజర్ న్యూస్ సూర్య:భద్రాచలం భద్రగిరి ప్రదక్షిణలో శ్రీ రామ హనుమ భక్తులు పాల్గొనాలని శ్రీరామదాసు భక్తమండలి వ్యవస్థాపకులు రామదాసు తిరుపతి అన్నారు. గణపురం మండలం చెల్పూర్ లో శనివారం రామదాసు తిరుపతి మాట్లాడుతూ భద్రాచలంలో భద్రగిరి ప్రదక్షిణ ఆత్మ ప్రదక్షణ విగ్రహ ప్రదక్షణ, క్షేత్ర ప్రదక్షణ, గిరి ప్రదక్షణ ప్రత్యేకమైనవని గిరి ప్రదక్షణ ఉత్తమమైనదని పండితులు పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. ఈనెల తేది 14 మంగళవారం శ్రీరామచంద్రుని జన్మనక్షత్రాన్ని పురస్కరించుకుని దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన సాక్షాత్తు ఆ సీతారామ చంద్రుడు నడయాడిన భద్రాచల సీతారామచంద్ర స్వామి పుణ్యక్షేత్రం భద్రాచలంలో భక్త రామదాసు కంచర్ల గోపన్న బాటలో నడుస్తూ రామనామ వ్యాప్తికి కృషి చేస్తున్న భక్త రామదాసు పదవతరం వారసులు కంచర్ల శ్రీనివాసరావు పుణ్య దంపతుల ఆధ్వర్యంలో భక్త రామదాసు ట్రస్ట్ కొత్తగూడెం వారి ద్వారా భద్రగిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించనున్నారని ఆయన తెలిపారు.భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమం జరగనుందని ఈ కార్యక్రమానికి హిందూ బంధువులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తిరుపతి విజ్ఞప్తి చేశారు.


# ఆటోను ఢీ కొట్టిన స్కార్పియో వాహనం

### ఆటో డ్రైవర్ కు గాయాలు తప్పిన ప్రమాదం



గణపురం,రూరల్ అక్టోబర్ 11 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ లో శనివారం ఉదయం ఆటోను స్కార్పియో వాహనం ఢీకొట్టిన ప్రమాదంలో ఆటో డ్రైవర్ కు గాయాలయ్యాయి. మండలంలోని చెల్పూర్ శివారు కుందయ్యపల్లి గ్రామానికి చెందిన కుమార్ వాహనాన్ని అతివేగంగా వచ్చి స్కార్పియో వాహనం బలంగా ఢీకొట్టడంతో ఆటో రోడ్డు దిగి కింద పడిపోయింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ కు స్వల్ప గాయాలు కాగా జిల్లా ప్రధాన ఆస్పత్రిలో చికిత్స పొందారు. ప్రమాద ఘటనపై ఇరు వర్గాలు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.





## ప్రతి ఒక్కరికీ న్యాయ సహాయం అందజేయడమే

# న్యాయసేవాధికార సంస్థ లక్ష్యం

### - నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్



కేసముద్రం, అక్టోబర్ 11: ప్రస్తుత సమాజంలో కులమత భేదాభిప్రాయా లు లేకుండా అందరికీ న్యాయ సేవలు అందేలా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కృషి చేస్తుందని జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ అన్నారు. శనివారం జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల లోని విద్యార్థినులకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అందించే ఉచిత న్యాయ సేవల కరపత్రాలను అందించిన అనంతరం విష్ణువర్ధన్ మాట్లాడుతూ పౌరులకు అందే న్యాయ సహాయం, న్యాయ ప్రక్రియలో న్యాయ సేవాధికార సంస్థ జవాబుదారీతనం, పారదర్శకత ను పాటిస్తూ ప్రతీ ఒక్కరికీ న్యాయ సహాయం అందేలా క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్నదని,అదేవిధంగా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మధ్య వర్తిత్వం,రాజీ పథకం, ఉచిత న్యాయ సహాయం. రైతులు సాగుచట్టాలు, న్యాయ సహాయం, మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం, లైంగిక నేరాల నుండి పిల్లలను రక్షించే చట్టం, కుటుంబ తగాదాలు న్యాయ సహాయం,సమాచారహక్కు చట్టం, ర్యాగింగ్ నిషేధ చట్టం, భవన,ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు,లోక్ అదాలత్, బాల్య వివాహాలు నిర్మూలన వంటి అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హర్షిత,వైస్ ప్రిన్సిపల్ శ్రీలత, సునీత, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఐపీఎస్ ఆత్మహత్యపై సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరపాలి...!

### – కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య



మరిపెడ,అక్టోబర్ 11,మేజర్ న్యూస్ (సూర్య): హర్యానాలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఐపీఎస్ ఆఫీసర్ పోరన్ కుమార్ కుల వివక్ష అవమానానికి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరమని ఇది ముమ్మాటికి అగ్రకుల లు చేయించిన హత్య అని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య అన్నారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలో బాణాల ఎల్లయ్య అధ్యక్షతన కెవిపిఎస్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిన్నా లచ్చయ్య పాల్గొని మాట్లాడుతూ ఒక ఐపీఎస్ ఆఫీసర్ స్థాయిలో దళితుడికి ఇంత అవమానం జరిగితే ఆ రాష్ట్రంలో సామాన్యుల పరిస్థితి ఎలా ఉం టుందో అర్థం చేసుకోవచ్చు అని ఆయన వెల్లడించారు. దేశంలో నేడు ఆర్ ఎస్ఎస్ బిజెపి మనువాద సిద్ధాంతం పేరుతో సమాజాన్ని విషతుల్యం చేస్తున్నారని దీనిని ప్రతి ఒక్కరు ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఐపీఎస్ అధికారి మృతి పట్ల సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ చేసి తక్షణమే దోషులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి మనువాద సిద్ధాంతంతో ముందుకు సాగాలని చూస్తున్న పాలకులకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ సమావేశంలో నాగరాజ్ వెంకటేష్, నవీన్, శ్రీనివాస్, వెంకన్న, మైసయ్య, ఉన్నారు.

## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా

# కాంగ్రెస్ పార్టీ సిద్ధం

### - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకి ప్రతి ఒక్కరు కృషి చేయాలి
### - రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి



బచ్చన్నపేట అక్టోబర్ 11 మేజర్ న్యూస్ ( సూర్య) : బచ్చన్నపేట మండల కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో బచ్చన్నపేట మండల ఇంచార్జి బండకింది హరిబాబు అధ్యక్షతన మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ మాసూద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమమం ముఖ్య అతిధి గా కొమ్మూరి ప్రశాంత్ పాల్గొని ముఖ్య కార్య కర్తలతో కలసి మాట్లాడారు. ప్రజా సంక్షేమ పథకాలెన్నో ప్రజా ప్రభుత్వం నెరవేర్చుతుంది. మన ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే మహిళలకు ఫ్రీ బస్సు, ఆరోగ్య శ్రీ పది లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నిరుద్యోగులకు 80 వేల ఉద్యోగాలు, ఎన్నో ఏళ్ల నుండి ఎదురు చూస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు ప్రమోషన్లు. రైతు బంధు, ఎక కాలం లో 2 లక్షల రుణమాఫీ చేసింది మరియు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు తప్ప 10 ఏండ్ల బిఆర్ఎస్ పరిపాలనలో ఊరికి ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా కట్టించలేదు మన ప్రజా ప్రభుత్వం ఇండ్లు లేనటువంటి పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు విడుతల వారీగా ఇవ్వడం జరుగుతుందని స్థానిక సంస్థ ల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న,ప్రధాన మండల కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా సందీప్, జంగిటి విద్యనాథ్, ఇజ్జగిరి రాములు,జిల్లారాజేశ్వర్, రవీందర్ రెడ్డి, ఆముదాల మల్లారెడ్డి, నల్లగొని బాలకిషన్ ,నిడిగొండ శ్రీనివాస్ , టిపిసిసి జాయింట్ కన్వీనర్ జంగిటి నరేష్,వంచ వెంకట్ రెడ్డి, గిద్దల రమేష్, జ్యోతి భాస్కర్ ,నరేష్ , గుర్రం బాలరాజు, బొట్టు గణపతి,కోక్కలకొండ బాబు, కొండా హరికృష్ణ, మండల మహిళా అధ్యక్షురాలు అమ్రాజ్ భాగ్యలక్ష్మి, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన సమ్మి గౌడ్ చిలువేరు



కేసముద్రం,అక్టోబర్ 11: కేసముద్రం మున్సిపాలిటీ కిష్టాపురం కు చెందిన తుమ్మ పరమేశ్వర్ తల్లి సరోజన ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకున్న సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ శనివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య, ఎర్రం శెట్టి అశోక్,చాగంటి రామ్,మోడెం రాజు, రవి,శీను మహేందర్, నాని,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



కేసముద్రం,అక్టోబర్ 11: కేసముద్రం మున్సిపాలిటీ కేసముద్రం విలేజ్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బైరు వెంకన్న కుమార్తె వంశీప్రియ, ఉదయ్ కుమార్ ల వివాహం శనివారం జరగగా ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, పీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్,ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్,మండల నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ నాయకులు సంపత్, పోలేపాక నాగరాజు,మాజీ ఉపసర్పంచ్ బానోతు వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకుంట్ల యాదగిరి,గ్రామ పార్టీ అధ్యక్షులు మిట్టగడుపుల యాకుబ్,సారయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# జనగామ జిల్లా పదవ ఆవిర్భావ దినోత్సవం



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి అక్టోబర్11) : జనగామ జిల్లా పదవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రిలో రక్తదానం చేసిన జనగామ జిల్లా ఉద్యమ నాయకుడు మంతెన మణికుమార్ పండుగ నరేష్ ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ జిల్లా ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లా సాధన కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడి సాధించుకున్న జనగామ జిల్లా పదవ ఆవిర్భావ సందర్భంగా జిల్లా ఉద్యమ నాయకుడు మంతెన మణికుమార్ పండుగ నరేష్ ని అభినందించారు. పట్టణంలోని సంజయ్ నగర్ వద్ద జరిగిన పదవ జనగామ జిల్లా ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఉద్యమ నాయకుడు మంతెన మణికుమార్ మాట్లాడుతూ పది సంవత్సరాలు జనగామ జిల్లా ఆవిర్భవించి ఇంకా ఉద్యమ కారులపై కేసులను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వం ఉద్యమకారులకు సంక్షేమ ఫలాలలో ప్రభుత్వం ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించాలని జనగామ జిల్లా అభివృద్ధి లక్ష్యంగా జనగామలో పరిశ్రమలు విద్యా ఉపాధి అవకాశాలు కల్పించాలని ఇక్కడ ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కచ్చితంగా జనగామ అభివృద్ధిపై కలిసికట్టుగా అధికార పక్షం ప్రతి పక్షంతో అధికారులతో మమేకమై జనగామ జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు అవుతామని తెలిపారు ఈ సందర్భంగా జనగామ జిల్లా ఉద్యమ కాలంలో మా తోటి ఉద్యమకారులు వివిధ కారణాలతో చనిపోయిన వారిని స్మరించుకున్నారు ఘనంగా వారికి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో నాగరత్న సేవా సంఘం అధ్యక్షుడు బిర్రు ఇస్త్రారి చిక్కుడు నాగేష్ బింగి నరసింహులు గొల్లూరి చందు దాసరి క్రాంతి హాస్పిటల్ సిబ్బంది ఎస్ శ్రీశైలం ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు

# దేశ భవిష్యత్తు బాలికలదే

## - సామాజిక కార్యకర్త బీరెడ్డి రమేష్



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 11: దేశ భవిష్యత్తు బాలికలదేనని, బాలికలు భావి భారత దీపికలని సామాజిక కార్యకర్త బీరెడ్డి రమేష్ తెలి పారు. శనివారం ప్రపంచ బాలికా దినోత్సవం సందర్భంగా వారు మాట్లా డుతూ ఆడబిడ్డను కాపాడు కోవా లని, ఆడపిల్లల హక్కులు, నిత్యజీవి తంలో వారు ఎదుర్కొంటున్న సవాళ్లు, సమస్యలు గురించి చర్చించి తగు చర్యలు తీసుకొనేందుకు ఏటా ఐక్య రాజ్య సమితి అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహిస్తుందని అన్నారు.బాలికల సాధికారత కోసం వారి ఆరోగ్యం, పోషకాహారం,చదువు, హింస నుంచి,లైంగిక దోపిడీ నుండి రక్షణ, భద్రత స్వేచ్ఛ వీటిపై ప్రభుత్వాలు, సమాజం,సంస్థలు కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాలను ఏ దశలోనూ ప్రోత్స హించకూడదని చెప్పారు. బాలికల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.బాలికల హక్కుల పరిరక్షణ కుటుంబం నుండే ప్రారంభం కావాలన్నారు. చదువుకొనే స్వేచ్ఛ, నాణ్యమైన విద్య ,నైపుణ్యాలు బాలికలకు అందుబాటులో ఉన్నప్పుడే బాలికల భవిష్యత్తు అభివృద్ధి పథంలో చూడగలమని తెలిపారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం మా పోరాటం ఆగదు

## - బీజేపీ ఎత్తుగడలను అధిగమిస్తాం
## - యూత్ కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ తమ్మిశెట్టి వెంకటపతి

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 11 : బీసీల రిజర్వేషన్ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదని,అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్న బీజేపీ ఎత్తుగడలను అధిగమించి బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లి ఘన విజయం సాధిస్తామని భద్రాద్రి జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి అన్నారు.శనివారం ఆయన మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు కాకపోవడానికి ప్రధాన అడ్డంకి బీజేపీ పార్టీ అని అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు రాజ్యాంగ సవరణ అవ సరం,కానీ బీజేపీ పార్టీ అందుకు సహకరించదు.రాష్ట్ర గవర్నర్ కూడా ఇప్పటివరకు బిల్ ఆమోదించకుండా పెండింగ్ లో పెట్టారు.జీవో నెంబర్ 9 పై వంగ గోపాల్ రెడ్డి లాంటి బిసి రిజర్వేషన్ వ్యతిరేకులు హైకోర్టులో పిటిషన్ వెయ్యగా,సుదీర్ఘ వాదనలు విన్న హైకోర్టు అక్టోబర్ 9న జీవో నెంబర్ 9 పై స్టే ఇచ్చింది.ఈ తీర్పులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వానికి 4 వారాల్లో రిజర్వేషన్స్ పై కౌంటర్ దాఖలు చేయమని ఆదేశించింది.బీసీ రిజర్వేషన్ల సాధనలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అడ్డంకిగా మారిందని,గవర్నర్ రిజర్వేషన్ ఆర్డినెన్స్ పెండింగ్ పెట్టడం దీనిలో భాగమని తమ్మిశెట్టి వెంకటపతి ఆరోపి ంచారు.దీనిపై బీసీలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్ సాధించి తీరుతామని అన్నారు.



# టిజిటిడబ్ల్యూఆర్డిసి ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గా ఉమారాణి



మరిపెడ,అక్టోబర్ 11,మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల పరిధిలోని ఆర్లగడ్డ తండా స్టేజి వద్ద ఉన్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్(బాయ్స్) ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గా కె.ఉమారాణి శనివారం బాధ్యతలు స్వీకరించారు.అదే కళాశాలలో పనిచేస్తూ ఇన్చార్జి ప్రిన్సిపాల్ గా కొనసాగిన లక్ష్మీ ప్రసన్న ఉన్నత అధి కారుల ఆదేశాలతో కే ఉమారాణి ఇంచార్జ్ ప్రిన్సిపాల్ (ఎఫ్ఏసి) గా బాధ్య తలు అప్పగించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఉమారాణి మాట్లా డుతూ,తమ కళాశాలలో విద్యార్థుల కోసం అనేక కోర్సులతో పాటు మంచి వసతి,భోజనం,లైబ్రరీ,పోటీ పరీక్షలకు శిక్షణ,క్రీడల పై ప్రత్యేక శ్రద్ధ,కల్చరల్ యాక్టివిటీస్ వంటి అనేక సౌకర్యాలు ఉన్నాయని,గిరిజన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఆమె కోరారు.

# విజ్ఞాన విహార యాత్రకు విద్యార్థులు





కేసముద్రం,అక్టోబర్ 11: కేసముద్రం విలేజ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు టీజీఎస్ ఆర్టీసీ ద్వారా రామప్ప, లక్నవరం విహారయాత్ర కు ముదిరెడ్డి రమాదేవి, ముదిరెడ్డి మురళీధర్ రెడ్డి, రావుల శ్రీనాథ్ రెడ్డి సహాయ సహకారాలతో విజ్ఞానయాత్రకు తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ శేఖర్, ఉపాధ్యాయులు చీకటి వెంకట్రాం నర్సయ్య, రోజా రాణి, సుధాకర్,సుజాత, అఫ్జల్ ,ఉమా శంకర్, విలేజ్ గ్రామ పెద్దలు, పేరెంట్స్, టీజీఎస్ఆర్టిసి మహబూబాద్ డిపో మేనేజర్ ఆదేశాల మేరకు టూర్ ప్యాకేజీ ఆఫీసర్ ముదిరెడ్డి రఘోత్తం రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న పిల్లలు క్రమశిక్షణతో ఉపాధ్యా యులు చెప్పిన విద్యను నేర్చుకొని,చెడు అలవాట్లకు దూరంగా ఉండి ,సంఘంలో మంచి పేరు తెచ్చుకోవాలని, ఉన్నత ఉద్యోగాలు సాధించాలని, ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు ఉన్నతమైన ఉత్తీర్ణత సాధించాలని,భావి భారత పౌరులుగా మన దేశానికి,రాష్ట్రానికి, మన గ్రామానికి సేవ చేయాలని, తల్లిదండ్రుల కు మంచి పేరు తేవాలని అన్నారు.

# పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి

## - బిల్లులు చెల్లించాకే స్థానిక ఎన్నికలకు వెళ్లాలి
## - ఉల్లేపల్లి మాజీ ఎంపిటిసి భూక్య జ్యోతి

మరిపెడ,అక్టోబర్11,మేజర్ న్యూస్(సూర్య):మాజీ ఎంపిటిసిలు,మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని ఉల్లేపల్లి మాజీ ఎంపిటిసి భూక్య జ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ చిన్న వయస్సులో ప్రజా సేవ చేసే అవకాశం వచ్చిందని మురిసిపోయి ఎన్నుకున్న ప్రజల కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సర్పంచ్లు,ఎంపిటిసిలు అప్పులు తీసుకొచ్చి గ్రామాలు,తండాలలో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. రూ.లక్షలు వెచ్చించి అభివృద్ధి పనులు చేసిన బిల్లులు పెండింగ్లో ఉన్నాయన్నారు.ప్రభుత్వం మారిపోవడం,పదవులు ముగిసిపోయి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న బిల్లులు చెల్లింపు సమస్య పరిష్కారానికి నోచుకోలేదన్నారు.ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో మాజీ సర్పంచ్లు,ఎంపిటిసిలు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బిల్లులు రాక,అభివృద్ధి పనుల కోసం తెచ్చిన అప్పులకు వడ్డీ కట్టలేక అనేక మంది మాజీ సర్పంచ్, ఎంపిటిసిలు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అసెంబ్లీ ఎన్నికల ముందు పెండింగ్ బిల్లులు అందిస్తామని ప్రగ్భలాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే హామీని విస్మరించిందని ఆరోపించారు.పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని చెప్తూనే ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.బిల్లులు విడుదల చేయకుండా ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణిగా వ్యవహరిస్తుందని దయ్యబట్టారు.ప్రజలపై, మాజీ సర్పంచ్లు, ఎంపిటిసిలపై ఏ మాత్రం ప్రేమ ఉన్నా ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలన్నారు.పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని, లేనియెడల ఓట్ల కోసం వచ్చే పాలకులను తండాలు, గ్రామాలలో అడ్డుకుంటామని ఆమె హెచ్చరించారు.



# పైసా రాజశేఖర్ కు ఘన సన్మానం



బచ్చన్నపేట అక్టోబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య) : జనగామ జిల్లా 10 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోషల్ వాయిస్ ఫౌండేషన్ మరియు జనగామ రచయిత సంఘల ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ సంబరాలు జరుపుగా దానికి ముఖ్య అతిధిగా తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పాల్గొని జిల్లా ఉద్యమ కారులకు సన్మానం చేయడం జరిగింది,ఈ సందర్భంగా జనగామ జిల్లా ఉద్యమ కారుడు పైసా రాజశేఖర్ ను శాలువ తో సత్కరించటం జరిగింది.ఈ సందర్భంగా బచ్చన్నపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి పైస రాజశేఖర్ మాట్లాడుతూ జనగామ అంటేనే పోరాటం, జనగామ అంటేనే చైతన్యం,జనగామ అంటేనే ధిక్కార స్వరం,ఘన చరిత్ర కల్గిన జన హృదయపుపోరు నినాధమే జన'గామ అని అందుకే జనగామ అనేక పోరాటాలకు పురుడు పోసిందని, వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరినిచ్చిందని, నిజాం నిరంకుశ రజాకార్ల మూకలపై తిరుగుబాటు బావుటానెగరేసి దొరలను గడిల నుంచి తరిమిందని ఈ మట్టికి అంతా శక్తి ఉన్నది అని వారు అన్నారు.పేరుమోసిన గొప్ప ఉద్యమకారులను, విప్లవకారులను, ప్రజా కవులను కన్నది, ఉత్తర, దక్షణ తెలంగాణను కలిపే రవాణా మార్గం ఉన్నది, అణిచివేతలకు తిరుగుబాటే మార్గమని చాటి అనేక ఉద్యమాలకు చిరునామాగా నిలిచిందని అన్నారు.పాలకులు మొదటి జిల్లా అని మాటిచ్చి తప్పితే, ఆమాట ఇచ్చినోళ్ళకు ముచ్చెమటలు పట్టించి పోరాటాల ద్వారానే పోరాడి జిల్లాను సాధించినది జనగామ అని నేటి 33 జిల్లాల తెలంగాణ ముఖచిత్రం మధ్యలో సెంటరై నిలిచి పోరాట మందారమై మెరిస్తున్నదే మన జన'గామ అని అన్నారు.జిల్లా పోరాటంలో నాపాత్ర సైతం ఉన్నందుకు గర్వపడుతూ, జిల్లా ఏర్పడి 10వ సంవత్సరం అవుతున్న ఈ శుభ సందర్భంగా నాడు చేసిన పోరాట రూపాల్ని యాదిచేస్తూ అదే స్పూర్తితో జిల్లా సమగ్రాభివృద్ధికి కూడా నేడు సిద్ధం కావాలని సందేశమిస్తూ ప్రజలకు మా శుభాకాంక్షలు తెలియజేశారు.

# పోషకాహారంపై గర్భిణీలు, పిల్లలకు అవగాహన



## - ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి

దేవరుప్పుల అక్టోబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య): పోషణ మాసం నిర్వహణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు ఐసిడిఎస్ సూపర్వైజర్ సావి త్రి ఆధ్వర్యంలో శనివారం దేవరుప్పుల మండలం లోని కామారెడ్డిగూడెం అంగన్వాడి కేంద్రంలో సెక్టర్ లెవెల్ పోషణ మాసం కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సావిత్రి మాట్లాడారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణీల్లో పోషకాహార లోపాన్ని నివా రించేందుకు, ఆరోగ్యవంతంగా ఉండడం కోసం తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. పోషక విలువలు కలిగిన ఆహారం, ఆహార పదార్థాలు, ఆకుకూరలు, మిల్లెట్స్, చిరు ధాన్యాలు, పరిశుభ్రత ప్రాముఖ్య తను గర్భిణులు, పిల్లలకు వివరించారు. ఉప్పు, చక్కెర, నూనె వాడకం తగ్గించాలని తెలియజేయడం జరిగింది. ప్రతి కేంద్రంలో పోషణ వాటిక ఏర్పాటు చేసి కూరగాయలు, ఆకుకూరలు మొక్కలు పెంచాలని పిల్లలు, తల్లులు అందరూ హాజరు అయ్యేవిధంగా చూడాలని తెలియజేయడం జరిగింది. అలాగే పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు దేవేంద్ర, రామతార, నిర్మల రాములమ్మ తల్లులు గర్భిణీలు కిశోర బాలికలు చిన్నారులు పాల్గొన్నారు.




# హైకోర్టు స్టేకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం

## – బీజేపీ మాజీ అధ్యక్షులు బింగి రమేష్ యాదవ్



మరిపెడ, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ (సూర్య):హైకోర్టు స్టే కు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలి, రాజకీయ స్వలాభం కోసం బీసీల హక్కులను పణంగా పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అని మరిపెడ మండల బీజేపీ మాజీ అధ్యక్షులు బింగి రమేష్ యాదవ్ ఆరోపించారు.శనివారం మరిపెడ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో బీసీ రిజర్వేషన్లపై స్టే విధించడం పట్ల,కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుందని మరిపెడ మండల బీజేపీ మాజీ అధ్యక్షులు బింగి రమేష్ యాదవ్ తెలిపారు. చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించిన కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే నేడు ఓబీసీలు ఎదుర్కొంటున్న దురవస్థకు కారణమని ఆయన తెలిపారు.బీసీలకు న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లి, న్యాయపరమైన పోరాటం చేయాలని బిజెపి డిమాండ్ చేస్తోందని ఆయన తెలి పారు.మధ్యప్రదేశ్లో 57 శాతం రిజర్వేషన్ల కోసం బిజెపి ప్రభుత్వం సుప్రీం కోర్టులో పోరాడుతోందని,కాబట్టి బిజెపి రిజర్వేషన్లకు మద్దతుగా నిలుస్తోందని వివరించారు.కానీ తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు కేవలం ఓట్ల కోసం, రాజకీయ స్వలాభం కోసం బీసీలకు అన్యాయం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి అసలే లేదన్నారు.కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల,వారి సాధికారత పట్ల నిజమైన చిత్తశుద్ధి లేదని ఆయన అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీరని ద్రోహం చేసింది

## - స్థానిక సంస్థల ఎన్నికలు 42 శాతం రిజర్వేషన్లతోనే నిర్వహించాలి

## - బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు చిల్ల రామకృష్ణ



దంతాలపల్లి, అక్టోబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య): న్యాయ సమీక్షకు నిలువదని తెలిసే కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 9 జారీ చేసి బీసీలకు తీరని ద్రోహం చేసిందని,కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గానికి 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికల నిర్వహించాలని బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు చిల్ల రామకృష్ణ డిమాండ్ చేశారు.శనివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవో 9తో నాటకం ఆడుతూ చెల్లని జీవో ఇచ్చి,డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు.42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుంటె బీసీ కులాలు తిరగబడతారని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కుల్చుతారని హెచ్చరించారు.బీసీ బిడ్డల నోటికాడి బుక్కను గుంచుకోవద్దని, బీసీ రిజర్వేషన్లతో నయవంచన చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఎన్నికల్లో 6 గ్యారెంటీలతో ఒకసారి మోసం చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడానికి బీసీ రిజర్వేషన్లతో మరోసారి మోసం చేశారని వారు అన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలు



నల్లబెల్లి, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ సూర్య : నల్లబెల్లి మండల పరిధిలోని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ జిల్లా మండల విద్యాశాఖ అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారు. ప్రభుత్వ సెలవు దినమైన రెండవ శనివారం పాఠశాలలు నిర్వహిస్తూ విద్యార్థులకు విశ్రాంతి లేకుండా మానసిక ఒత్తిడి పెంచుతున్నారు. రెండవ శనివారం ప్రభుత్వ సెలవు అని ప్రకటించిన కూడా నల్లబెల్లి మండల పరిధిలోని కాకతీయ బ్రిలియంట్ స్టార్ స్కూల్ రుద్రగూడెం , శ్రీ ఆదర్శ వాణి స్కూల్ యజమాన్యాలు పాఠశాలను నిర్వహించినట్లు విద్యార్థి తల్లిదండ్రులు తెలిపారు

# మన గ్రోమోర్ నిర్వాకం వల్ల వరి గడ్డిగా మారిపోయింది

## - రైతు జాగటి రామ్మూర్తి

నర్సింహుల పేట అక్టోబర్ 11 సూర్య మేజర్ న్యూస్. మన గ్రోమోర్ నిర్వాహక వల్ల చీదుకొచ్చిన రెండు ఎకరాల పొలం వరి గడ్డిగా మారిపోయింది రైతు జాగటి రామ్మూర్తి. ధనార్జనే ధ్యేయంగా కొందరు ఫర్టిలైజర్ డీలర్లు, వ్యాపారులు నాసిరకం, విత్తనాలు పురుగు మందులు రైతులకు అంట కట్టి నిలువునా ముంచుతున్నరు. రైతులకు నకిలీ విత్తనాలు నిషేధిత పురుగు మందులు విక్రయిస్తే పీడీ యాక్ట్ పెడతామని డీలర్లకు, వ్యాపారులకు ఉన్నతాధికారులు హెచ్చరించి నప్పటికిని క్రింది స్థాయి అధికారులు పట్టింపు లేని తనంతో రైతులకు ఇబ్బందులు అప్పులు తప్పడం లేదు మండలంలో ఫెర్టిలైజర్ షాపులు లైసెన్స్ లు ఒకరి పేరు మీద, వ్యాపారం చేసేది మరొకరు ఎలాంటి అర్హతలు, అవగాహన,అనుభవం లేకుండానే తమ స్వలాభం కోసం రైతుల, గిరిజనుల, అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని బయో, గడ్డి మందులు షాపుల్లో ఉన్న పెస్టిసైడ్ మందులు రైతులకు అంటగట్టి లక్షలు గడిస్తున్నారని రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. శంకర్ దాదా ఎంబిబిఎస్ లెక్క కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడినట్టైన పరిస్థితి తెగులును నివారించి వరిపంటను కాపాడు కునేందుకు యత్నించిన రైతుకు డీలర్ ఇచ్చిన పురుగు నివారణ మందు శాపమైంది. రెండు ఎకరాల్లో నాటిన వరిపంట పూర్తిగా ఎర్రబారిపోయింది. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో చోటు చేసుకుంది. బాధిత రైతు జాగాటి రాంముర్తి ఈ నెల 6న నర్సింహులపేట మండల కేంద్రంలోని మన గ్రోమోర్ ఎరువుల షాపులో ప్రోపనోపాస్, ట్రైసైక్లోజోల్ అనే కంపెనీలకు చెందిన పిచికారీ మందులను కొనుగోలు చేశాడు. ఆ మందులను మూడు రోజుల క్రితం పిచికారీ చేయగా, రెండు ఎకరాల్లోని వరి మొత్తం ఎర్రబారింది. తనకు మందులు ఇచ్చిన డీలర్ పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని, పంట నష్టం అందేలా చొరవ తీసుకోవాలని ప్రభుత్వ సంబంధిత అధికారులను బాధిత రైతు వేడుకుంటున్నాడు.




# అభివృద్ధికి ఆమడదూరంలో కొమురవెల్లి దేవస్థానం

- పట్టించుకొని ఆలయ ఈవో
- పారిశుధ్య లోపంలో ఆలయం
- మంచినీరు సౌకర్యం లేదు



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి అక్టోబర్ 11మేజర్ న్యూస్): జనగామ జిల్లా చేర్యాల మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం కొమురవెల్లి దేవస్థానంలో భక్తులకు ఇబ్బందులు కనీస తాగునీటి సదుపాయం కూడా లేదంటున్న భక్తులు మరియు గుడి ఆవరణలోనే చెత్తాచెదారం మురికి ఉండడం వల్ల దుర్వాసన కూడా వస్తుందని భక్తులు అంటున్నారు. భక్తితో గుడికి వస్తే బొట్టు పెడితే పది రూపాయలు కొబ్బరికాయ కొడితే పది రూపాయలు ఇలా కొంతమంది వ్యక్తులు మరియు గుడి సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నారు. గుడికి రావాలంటే కనీసం వంద రూపాయలు అన్న ఉండాలి లేకుంటే ఇక్కడ ఏమీ జరగదు అంటున్న భక్తులు మరియు ఆలయ పరిసర ప్రాంతాలు మెట్ల ద్వరంలో భక్తులు కొబ్బరికాయ కొట్టి ప్రసాదం తీసుకొని వెళ్తుంటే సీలింగ్ కు ఉన్న పెచ్చులు మరియు పెయింట్ ఊడి వారి మీద పడుతుందంటున్నారు అయినప్పటికీ గుడి సిబ్బంది ఆలయ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉండడం సరికాదు అని అంటున్నారు. కోనేరు పరిస్థితి అద్వానంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుడికి వచ్చిన భక్తులు కోనేరులో స్థానం ఆచరించాలని అను కున్న వారికి ఆ భాగ్యం లేదన్నారు ఎందుకంటే కోనేరు నీరు పూర్తిగా కలుషితమై మురికి నీళ్లు మరియు చెత్త చెదారం కోనేరులో పేరుకుపోయి ఉందని అంటున్న భక్తులు కనీస సదుపాయాలు కూడా కల్పించకుండా నామా మాత్రం పనులు చేసి చేతులు దులుపుకుంటున్న అధికారులు దీనిపై ఎండోమెంట్ అధికారులు మరియు దైవదయ శాఖ మంత్రి మరియు నాయకులు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.





# ప్రజలకు తప్పుడు సమాచారం ఇవ్వద్దు

## - బిజెపి సీనియర్ నాయకులు తోటరమేష్

## - రైల్వే మెగాడిపో మంజూరు కోసం కృషి చేసిన వ్యక్తి



నెల్లికుదురుఅక్టోబర్11మేజర్ న్యూస్(సూర్య) రాజకీయ స్వలాభం కోసంప్రజల్లోకి తప్పుడు సమాచారాన్ని తీసుకు వస్తున్నారని అదివారికే చేటు చేస్తుందనిభారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులుతోట రమేష్ అన్నారు. శనివారం విలేకరులతో రమేష్ మాట్లాడుతూ మహబూబాబాద్ వాస్తవ్యులైనటువంటి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ని కలిసి మహబూబాబాద్ రైల్వే మెగా డిపో మంజూరు చేయడానికి ఎంతో కృషి చేశారని, దాంతో కేంద్ర ప్రభుత్వం908.15 కోట్లతో నిర్మించాలని కేంద్ర నిర్ణయం తీసుకొని మంజూరు చేసిందని అన్నారు. ఇదిలా ఉండగా సామాజిక ప్రసార మాధ్యమాలలో రైల్వే మెగా డిపోను తెచ్చింది కాంగ్రెస్ నేత అంటూ ప్రచారం జరుగుతోందని,రాజకీయ స్వలాభం కోసంఇలాంటి తప్పుడు సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకురావద్దని అన్నారు.జిల్లా రైల్వే మెగా డిపోను మంజూరు చేయించినందుకు నెల్లికుదురు మండల పక్షాన హుస్సేన్ నాయక్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆ పాఠశాలలో స్టేషనరీ కరువు



గూడూరు అక్టోబర్ 11 మేజర్ న్యూస్( సూర్య) :గూడూరు మండలంలోని గాజుల గట్టు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రాథమికొన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు స్టేషనరీ కరువైంది. అధికారులు వస్తే కూర్చోవడానికి కుర్చీలు త్రాగడానికి నీరు కూడా తెచ్చుకునే పరిస్థితి లేదని ఆ పాఠశాల ఉపాధ్యాయులు బొడ్డు రవికుమార్, సంకేపల్లి శ్రీనివాస్ లు తెలిపారు.జెండా వందనానికి, తాగడానికి నేటికీ కూడా తామే ఖర్చు చేయాల్సి వస్తుందని పాఠశాల కుచిన్న చిన్న అవసరాలకు తమ జేబులో నుండే ఖర్చు చేయాల్సి వస్తుందని ఉపాధ్యాయులు వాపోతున్నారు. పాఠశాల ప్రాంగణం అస్తవ్యస్తంగా మారిపోయింది. కంప్యూటర్ ల్యాబ్ లో విద్యార్థులు కూర్చోవడానికి ఉపయోగించే మినీ కుర్చీలను ఉపాధ్యాయులు కూర్చోవడానికి సరిపెట్టుకుంటున్నారు. అధికారులు,ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు వస్తే కూర్చోవడానికి కుర్చీలు కూడా లేవని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గూడూరు మండల గ్రామాలలో పాఠశాలల రూపురేఖలు ఒక తీరు ఉంటే గాజులగట్టు గ్రామంలో ఉన్న పాఠశాల రూప రేఖలు మరోక తీరుగా ఉన్నాయనీ పాఠశాలకు వచ్చిన గ్రాండ్స్ ఎటుపోయాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

# ధనధాన్య కృషి యోజన పై రైతులకు అవగాహన



కేసముద్రం,అక్టోబర్ 11: ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన, పప్పు ధాన్యాల స్వావలంబన మిషన్ ప్రారంభ కార్యక్రమం విషయమై కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో శనివారం ప్రత్యేకంగా ఎల్ఈడి ఏర్పాటు చేసి, ఆన్ లైన్ (వర్చువల్) విధానంలో ఆడియో, వీడియో ద్వారా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగించి, రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, జిల్లా ట్రాన్స్పోర్ట్ ఆథారిటి సభ్యులు రావుల మురళి, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఓలం రమేష్ ,చింతకుంట్ల యాదగిరి, రైతు సంఘం నాయకులు ,రైతులు, కార్మిక సంఘ నాయకులు, మార్కెట్ కమిటీ ఉద్యోగులు కంచ వెంకన్న, గండి శ్రీనివాస్, పోలేపల్లి చెన్నారెడ్డి, పుల్లారెడ్డి, మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావు, కార్యదర్శి రాజేంద్రప్రసాద్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకంతో
# నిరుపేదల సొంతింటి కల సాకారం



కేసముద్రం, అక్టోబర్ 11: ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదింటి సొంతింటి కలను నెరవేరుస్తున్నామని, అది కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని మహబూబాబాద్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాదావత్ పవన్ కళ్యాణ్ నాయక్ అన్నారు. శనివారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్ తండ (ఎస్టీ కాలనీ)కి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారురాలు గుగులోత్ సంగీత,వీరన్నల ఇంటి నిర్మాణ పనులలో భాగంగా దర్వాజకు పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో మహబూబాబాద్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాదావత్ పవన్ కళ్యాణ్ నాయక్ పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి దర్వాజను ప్రతిష్టాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు విడతల వారీగా రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు జమ చేస్తుందని, ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తండావాసులు, పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు
# అసత్య ప్రచారాలు మానుకోవాలి

## - పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి

పాలకుర్తి అక్టోబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య) : గత పది సంవత్సరాలు కింద 33 శాతం ఉన్న బీసీలకు రిజర్వేషన్ 22 శాతం చేసిన ఘనత కెసిఆర్ కె దక్కుతుందని పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి అన్నారు. శనివారం పాలకుర్తి మండల కేంద్రం లోని మండల పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ నిన్న స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారం అంశంలో బిఆర్ఎస్,బిజెపి వాళ్లకు చిత్తశుద్ధి లేదు గ్రామపంచాయతీ మండల పరిషత్ జిల్లా పరిషత్లలో తమ ఎలాగో విజయం సాధించలేమన్న భావనతో తమ ఆకసు వెళ్ళగక్కిన ఈ పార్టీలు అధికారం రాదు అనే కుట్ర పన్నుతున్నారు.. మీరు ఎన్ని కుట్రలు చేసిన ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కుట్రలో భాగంగా మేము అధికారంలోకి రాలేమని బావి భావించినటువంటి బిజెపి పార్టీ బిఆర్ఎస్ పార్టీ కుమ్మక్కై తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం మీద కుట్రపూరితమైన చర్యతో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ తీర్మానం చేసి బీసీలకు 42 శాతం చేసినటువంటి రిజర్వేషన్ రద్దుకై కుట్రపూరితంగా కుట్ర పన్నుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత దేశంలోనే కులగణనా చేసి తెలంగాణలో 56 శాతం ఉన్న బీసీ ఉన్నారు అనే ఉద్దేశం తోటి 42 శాతం రిజర్వేషన్ చేస్తా అనే మాట ఇచ్చి అసెంబ్లీ సాక్షిగా ఏకగ్రీవంగా తీర్మానం పెట్టి గవర్నర్ కానీ , రాష్ట్రపతికి పంపి మాకు చిత్తశుద్ధి ఉంది అని బిజెపి బీఆర్ఎస్ పార్టీలకు గుర్తు చేస్తున్నమని ఆయన అన్నారు. తెలంగాణ స్థానిక మంత్రివర్గ ప్రభుత్వ బీసీల పట్ల రాజ్యాధికారం కోసం 42 శాతం రిజర్వేషన్ తీసుకురావడం జరిగిందన్నారు. బిజెపి బిఆర్ఎస్ పార్టీ కవుల పిల్లల పార్టీలు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఆదరణ చూసి ఓరువలేక మళ్లీ అధికారంలో రాలేము ఏమో అని భయంతో ఓర్వలేక కుట్ర పన్నుతున్నారు. గత 10 సంవత్సరాలు అధికారంలో ఉండి బీసీలకు చేసింది శూన్యం ఈరోజు ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ బీసీలకు న్యాయం కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అనే విషయం ప్రజలు ఇది గుర్తుంచుకొని బిజెపి బీఆర్ఎస్ పార్టీలను లేకుండా అంతం చేయాలన్నారు. గత 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఇచ్చిన హామీలు అమలు చేయలేని ఘనత మీ.. కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్క పేదవాడికి న్యాయం జరుగుతుందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాని కే దక్కుతుందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ కో ఆప్షన్ ఎండీ మదర్, మాజీ జడ్పీటీసీ కారుపోతుల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాదాసు హరీష్,ఎండీ సలీమ్,నారాగోని ఎల్లయ్య,నలమాస రమేష్,ఎడవెల్లి సోంమల్లయ్య, సంగి వెంకన్న,లోనే శ్రీనివాస్, పన్నీరు వెంకన్న,కునూరు కృష్ణమూర్తి,సోమ శ్రీకాంత్, గాదెపాక బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తండ్రి కి తలకొరివి పెట్టిన కూతురు



కేసముద్రం,అక్టోబర్ 11: తండ్రికి కూతురు తలకొరివి పెట్టగా చూపరుల మనసు కలచివేసిన ఘటన కేసముద్రం మండలంలోని పెనుగొండ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే.. పెనుగొండ గ్రామానికి చెందిన ముత్యం రమేష్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. మృతునికి కుమారులు లేకపోవడంతో కుమార్తె స్పందన తండ్రిపై ఉన్న అపారమైన ప్రేమతో, సంప్రదాయాలకు అనుగుణంగా తండ్రికి తలకొరివి పెట్టి చివరి కర్మలు నిర్వహించి తన పితృ ఋనాన్ని తీర్చుకుంది. కాగా ఈ సంఘటన నేటి సమాజంలో లింగ వివక్షకు విరుద్ధంగా, మహిళల భాగస్వామ్యా న్ని తెలియజేసే ఘటనగా నిలిచింది. ఈ ఘటనను చూసిన గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ మృతుని భార్య ఉమా రమేష్, కుమార్తె స్పందనతో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు.

# విద్యుత్ అధికారుల పొలం బాట

## - రైతులు మోటర్లకు కెపాసిటర్లను అమర్చుకోవాలి
## - ఏఈ మంగళంపల్లి ప్రవీణ్



దంతాలపల్లి,అక్టోబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య): విద్యుత్ అధికారులు శనివారం పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని వేములపల్లి గ్రామంలో ఏఈ మంగళంపల్లి ప్రవీణ్ పర్యటించారు. అనంతరం ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలు జరగకుండా రైతులు జాగ్రత్తగా ఉండాలని, మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని సూచించారు. కెపాసిటర్లను అమర్చుకోవడం ద్వారా విద్యుత్ ఆదాతో పాటు నీటి లభ్యత ఎక్కువగా ఉంటుందన్నారు. రైతులు కెపాసిటర్లు కొనుక్కొని వచ్చిన తర్వాత విద్యుత్ సిబ్బందికి తెలియజేస్తే పొలం వద్దకు వచ్చి అమర్చుతారని తెలిపారు. ఓవర్ లోడ్ ట్రాన్స్ఫర్ ల వద్ద అదనపు ట్రాన్స్ఫర్లను ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ తరుణ్ ఎస్ఎల్ఐ అనుము,ఏఎల్ఎం ముని ప్రసాద్, అన్మెండ్ చిల్లసాలయ్య, రైతులు యాకయ్య,శ్రీనివాస్ రెడ్డి,సుభాష్,సురేష్ పాల్గొన్నారు.

# మేమెంతో మాకంతా వాటా

## - మోకు దెబ్బ రాష్ట్ర నాయకులు కమ్మగాని వెంకటేశ్వర్లు



పాలకుర్తి అక్టోబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య): స్వాతంత్ర వచ్చి 80 సంవత్సరాలు గడిచిన ఇప్పటికీ, జనాభాపరంగా మేమెంతో మాకంతా వాటా ఇవ్వకుండా, కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు బీసీలనుమోసం చేస్తున్నాయని ,మోకు దెబ్బ రాష్ట్ర నాయకులు కమ్మగాని వెంకటేశ్వర్లు ఆరోపించారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సమాజంలో కాంగ్రెస్ చేసిన కుల గణన సర్వేలో 56 శాతం ఉన్నామని స్వయంగా ప్రకటించిన ప్రభుత్వం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయ డంలో మాత్రం విఫలమయ్యాయని అన్నారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు అమలు చేయడం కోసం, కాంగ్రెస్, బిజెపిలు కేంద్రంలో ఒక్కటై ఆమోది ంచుకున్నాయని, బీసీల రిజర్వేషన్ల కోసం, ఒకరి మీద ఒకరు ఆరోపణలు చేసుకుంటూ, బీసీ సమాజానికి తీరని ద్రోహం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మండల్ కమిషన్ సిఫారసులు అమలు చేయడంలో, కాంగ్రెస్ కానీ, బిజెపికి కానీ చిత్తశుద్ధి లేదని, చట్టసభల్లో ఆమోదించాల్సిన బిల్లును జీవోలతో ఎలా ఆమోదిస్తారని, ఇలా చేస్తే కోర్టులు కొట్టివేస్తాయని తెలిసి కూడా, బీసీ సమాజాన్ని మభ్యపెట్టడం కోసం మాత్రమే ఇటువంటి బిల్లులను తెస్తున్నారని, వీటన్నిటిని బీసీ సమాజం దగ్గరుండి గ్రహిస్తుందని, రాబోయే రోజుల్లో, బీసీ రిజర్వేషన్లను పార్లమెంట్లో గాని, అసెంబ్లీలో గాని ఆమోదించకుంటే, బీసీల తడాక ఏంటిదో చూపిస్తామని హెచ్చరించారు. బిజెపి ప్రభుత్వం ఏనాడు బీసీలకు న్యాయం చేసింది లేదని, కేవలం ఓట్ల కోసం మాత్రమే బీసీ జపం చేస్తుందని, కచ్చితంగా రాబోయే రోజుల్లో బిజెపికి కచ్చితంగా గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఇకనైనా రాజకీయాలు మానుకొని, కాంగ్రెస్, బిజెపిలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని, లేకపోతే జరగబోయే పరిణామాలకు రెండు పార్టీలు జవాబు చెప్పాల్సి వస్తుందని ఆయన అన్నారు.

# సౌత్ జోన్ కోకో నేషనల్స్‌లో జట్ల ఎంపికలో పాల్గొన్న జంగా రాఘవరెడ్డి



కాజీపేట అక్టోబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ లోని జవహర్లాల్ నెహ్రూ మైదానంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కోకో సంఘం ఆధ్వర్యంలో సౌత్ జోన్ కోకో నేషనల్ తెలంగాణ తరఫున పాల్గొనే మహిళ మరియు పురుషుల జట్ల ఎంపికలో తెలంగాణ ఆయిల్ సెట్ కార్పొరేషన్ చైర్మన్, కోకో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎథిక్స్ కమిషన్ కన్వీనర్, కేకేఎఫ్ఐ సౌజన్ కమిటీ చైర్మన్, తెలంగాణ రాష్ట్రం మరియు వరంగల్ జిల్లా కోకో సంఘం అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోకో క్రీడాకారులకు కోకో అభివృద్ధికి గత 15 సంవత్సరాల నుండి ఎంతగానో కృషి చేస్తూ తగిన సౌకర్యాలు అత్యున్నత స్థాయిలో కల్పించడం అయినది. దానికి అనుగుణంగానే దేశంలో తెలంగాణను ప్రథమ స్థానంలో నిలవాలని, విజయం సాధించి క్రీడాకారులు కూడా వ్యక్తిగతంగా ఉన్నత స్థాయిలో స్థిరపడాలని వారన్నారు. అదేవిధంగా రానున్న 2026 జనవరిలో భారీ ఎత్తున కనివిని ఎరుగని రీతిలో కాజీపేటలో జాతీయస్థాయి సీనియర్ కోకో పోటీలు నిర్వహించనున్నామని దాంట్లో కూడా తెలంగాణను ప్రథమ స్థానంలో నిలపాలని క్రీడాకారులను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కోకో సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనాతి కృష్ణమూర్తి, హ్యాండ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్, హనుమకొండ జిల్లా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పి సురేష్ బాబు, పేట టి ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా, కరీంనగర్, హైదరాబాద్, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల కార్యదర్శిలు, తెలంగాణ కోకో సంఘం అధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంఘం అధ్యక్షులు సౌత్ జోన్ కోకో నేషనల్ జట్ల ఎంపికలో పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

### – మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





దేవరుప్పుల అక్టోబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ అన్నారు. శనివారం జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ తరఫున ఎన్నికల ప్రచారం చేశారు. సునీత గోపీనాథ్ గెలుపు కోసం జిహెచ్ఎంసి కార్పొరేటర్ దేదీప్య రావు కు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నదని విమర్శించారు. మహిళలు, వయోధికులు, దివ్యాంగులకు ఇస్తామన్న పింఛన్లు ఇవ్వడం లేదని, రైతు భరోసా, రుణమాఫీ, ఉద్యోగ కల్పన, విద్యార్థినులకు స్కూటీ ఇవ్వకుండా మభ్యపెడుతున్నదని మోసకారి కాంగ్రెస్ సర్కార్‌కు తగిన బుద్ధి చెప్పాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో 6 గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, 22 నెలలు అయినా ఏ ఒక్క గ్యారెంటీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. కేసీఆర్ 10 ఏళ్లలో తెలంగాణ, హైదరాబాద్‌ను అభివృద్ధిలో దేశంలోనే అగ్రభాగన నిలిపారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ జిల్లా యువజన నాయకులు కోతి ప్రవీణ్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ చార్జీల పెంపు సరికాదు

### – చార్జీల భారాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి
### – ఎంసిపిఐ (యు) కన్వీనర్ జన్ను రమేష్



చెన్నారావుపేట, అక్టోబర్ 11 మేజర్ న్యూస్ సూర్య..శనివారం చెన్నారావుపేట మండలం కేంద్రంలో ఎం సి పి ఐ యు చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ఆర్టీసీ చార్జీలను తక్షణమే తగ్గించాలని సామాన్య ప్రజల కి అందుబాటులో లేని విధంగా ఉన్నాయని . రాష్ట్రంలో ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టలాడుతుంటే సామాన్య ప్రజలపై చార్జీలు పెంచడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా మరోవైపు ఇలా పన్నుల భారాన్ని మోపుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు . వెంటనే ఈ చార్జీల భారాన్ని ఉపసంహరించుకోకపోతే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు .

## మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు






జనగామ టౌన్ అక్టోబర్ 11 మేజర్ న్యూస్ సూర్య : జనగామ యువత మత్తుకు అలవాటు పడవద్దు అని ప్రశాంత జీవితం అనుభవించడమే మంచిదని జనగామ డిసిపి రాజమహేందర్ నాయక్ అన్నారు శనివారం సీఐ సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన వీవర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో యువత తల్లిదండ్రులు కన్న కలలు నెరవేరాలంటే యువత మత్తుకు సంబంధించినవి తీసుకోవద్దని చెడు మార్గం ఎంచుకోవద్దని మంచి మార్గంలో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు, ఎవరైనా చట్ట విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, గంజాయి విక్రయించిన, సేవించిన, కఠినమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు, మహిళలు నిర్భయంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు, సమాజంలో చెడును ఎదిరించి మంచిని ప్రోత్సహించాలని, , శాంతిభద్రతలు కూడా సక్రమంగా ఉంటాయని ప్రతి పౌరుడు గుర్తించాలని అన్నారు, సమయపాలన లేకుండా పోలీసులు సేవలు అందించే దానికి సిద్ధంగా ఉన్నారని గుర్తించాలని అన్నారు, తల్లిదండ్రులు వారి పిల్లలు చెడు దారుల ప్రయాణించకుండా పర్యవేక్షణ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ పండరి నితిన్ చేతన్, రాజేష్ మరియు పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున వివర్స్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## వివాహా, నూతన గృహప్రవేశం కార్యక్రమాలలో పాల్గొన్న జంగా రాఘవరెడ్డి





కాజీపేట అక్టోబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య) : హనుమకొండ జిల్లా భీమారం గ్రామానికి చెందిన రాజాల గోవర్ధన్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి భీమవరం లోని శుభం గార్డెన్స్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు చిలువేరు బాలరాజు కుమారుడు వివాహం వివాహానికి హాజరై నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించిన తెలంగాణ కార్పొరేషన్ చైర్మన్ జంగారావు రెడ్డి.

# హైకోర్టు స్టేను నిరసిస్తూ 14న

# తెలంగాణ బంద్‌కు పిలుపు

## - తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యాలయంలో ఆర్. కృష్ణయ్యను కలసిన జనగామ బీసీ నేత పండుగ హరీష్ ముదిరాజ్

జనగామ టౌన్ అక్టోబర్ 11 మేజర్ న్యూస్ సూర్య : బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేను తీవ్రంగా నిరసిస్తూ, బీసీ సంక్షేమ యువజన విభాగం జనగామ జిల్లా తరఫున ఈ నెల 14న రాష్ట్రవ్యాప్తంగా ఆర్. కృష్ణయ్య పిలుపుమేరకు తెలంగాణ బంద్‌కు మద్దతు తెలుపుతున్నామని జిల్లా అధ్యక్షుడు పండుగ హరీష్ ముదిరాజ్ ప్రకటించారు. హరీష్ ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యాలయంలో బీసీ నాయకుడు ఆర్. కృష్ణయ్యను కలసి, బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టేకు వ్యతిరేకంగా జరుగుతున్న రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి జనగాం జిల్లా తరఫున మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన అనంతరం హైకోర్టు స్టే ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని తీవ్రంగా విమర్శించారు. బీసీ హక్కులు, రిజర్వేషన్ల రక్షణ కోసం అన్ని బీసీ సంఘాలు, నాయకులు, యువత ఒక్కటై మిలియన్ మార్చ్ తరహాలో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. జనగాం జిల్లా వ్యాప్తంగా బంద్ విజయవంతం చేయడానికి బీసీ సంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ప్రజాస్వామిక వర్గాలు చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ఈ బంద్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలని కోరారు.



# కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ప్రారంభం



గార్ల అక్టోబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ద్వారా శిక్షణ పొందిన కమ్యూనిటీ మీడియేటర్లు తమ వద్దకు వచ్చిన కమ్యూనిటీ వివాదాలను పరిష్కరించడంలో చురుకైన పాత్ర పోషించాలని మహబూబాబాద్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో న్యాయమూర్తి కమ్యూనిటీ మీడియేషన్ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా జడ్జి మాట్లాడుతూ పూర్వ కాలంలో కమ్యూనిటీ పెద్దల మాటకు సమాజంలో ఎంతో గౌరవం ఉండేది గ్రామాల్లో ఉండే రచ్చబండ పంచాయితీలలో వారిచే ఇచ్చే తీర్పులకు చట్టవబద్ధత లేనప్పటికీ ఇరురపక్షాలు దానికి కట్టుబడి ఉండేవి ఈరోజుల్లో వ్యవస్థ మారింది జనాభా పెరిగిన నిష్పత్తిలో కోర్టుల సంఖ్య పెరగలేదు కేసుల సంఖ్య పెరిగిపోవడంతో ప్రత్యామ్నాయ పద్ధతుల్లో కేసులను పరిష్కరించడానికి కమ్యూనిటీ మీడియేషన్ కేంద్రాలు స్థాపించడమే ఏకైక మార్గంగా కనిపించడంతో గ్రామాల్లోఇప్పటికి కమ్యూనిటీ పెద్దల మాటలకు విలువ ఉండడం ఉంది అందుకనే మధ్యప్రదేశ్ కేరళ వంటి రాష్ట్రాలలో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్స్ ఆచరణలో విజయవంతంగా నడుస్తున్నాయి కేసుల సంఖ్య తగ్గిందని దానిని పరిగణలోకి తీసుకుని మన రాష్ట్రంలో నిజామాబాద్ సంగారెడ్డి జిల్లాలలో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టి అవి కూడా విజయవంతంగా నడుస్తుండడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఐదు జిల్లాల కమ్యూనిటీ పెద్దలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి వారి చేత కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను ప్రారంభిస్తున్నామని మహబూబాబాద్ జిల్లాలో ప్రారంభించే ఈ సెంటరే మొదటిది కావడం గమనార్హం అని ఈ కేంద్రం కూడా ఎంతో విజయవంతంగా కొనసాగుతు జిల్లాకు ఆదర్శంగా నిలుస్తుందని ఆశిద్దామని జడ్జి అన్నారు. ఈ సందర్భంగా ప్రజలకి వివిధ చట్టాల పట్ల అవగాహన కల్పించాలని కోరారు. ముఖ్యంగా బాల్యవివాహాలను నిరోధించటం గంజాయి వంటి మహమ్మారులకు వ్యతిరేకంగా అవగాహన కల్పించాలని కోరారు. పద్దెనిమిది సంవత్సరాల వయస్సు లోపల ఉన్న బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే ఫోక్సో చట్టం కఠినంగా శిక్షిస్తుందని ఈ విషయంలో యువతకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో మంగమ్మ తాహసిల్దార్ శారద ఎస్ రియాజ్ షాష న్యాయ వాదులు కృష్ణారెడ్డి జంపాల విశ్వ గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ నాయక్ సిబ్బంది శ్రీనివాస్ కమ్యూనిటీ మీడియేటర్స్ అలవాల రామకృష్ణ గిన్నారపు మురళి తారక రామారావు పుట్టల వెంకటేశ్వర్లు నాయకులు గ్రామ పెద్దలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# సొంటిరెడ్డి రంజిత్ రెడ్డిని పరామర్శించిన పీసీసీ సభ్యులు పెండెం రామానంద్



నర్సంపేట అక్టోబర్ 11 మేజర్ న్యూస్ ( సూర్య ) : వరంగల్ జిల్లా నెక్కొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి తాతమ్మ సుశీలమ్మ అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు మోటం రవి కుమార్, చిప్ప నాగ, మాజీ ఎంపీటీసీ ముత్తినేని వెంకన్న, మాజీ వార్డు సభ్యులు నాడెం నాగేశ్వర్లు, గండి గిరి, నాయకులు నాడెం ప్రదీప్ కన్నా, తదితరులు పాల్గొన్నారు.

# జనగామ మున్సిపల్ డ్రైవర్ల విధుల బహిష్కరణ





జనగామ జిల్లా. సూర్య (ప్రతినిధి అక్టోబర్ 11మేజర్ న్యూస్): జనగామ మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్న పులి శేఖర్ తమను ఇబ్బందులకు గురిచేస్తున్నాడు ప్రతి నెల నెల డబ్బులు ఇవ్వాలని వేధిస్తున్నాడు, మా జీతాలు మాకు చిన్న చిన్న ఖర్చులకే సరిపోవు అతనికి డబ్బులు ఇవ్వాలి అంటే ఎక్కడి. నుండి ఇస్తాం దయచేసి అధికారులు వెంటనే స్పందించి పులి శేఖర్ ను సస్పెండ్ చేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రధానమంత్రి దన్ ధాన్య కృషి యోజన పథక ప్రారంభోత్సవం వీక్షించిన పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ టౌన్ అక్టోబర్ 11 మేజర్ న్యూస్ సూర్య : జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం రోజున ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతులు మీదుగా వర్చువల్ విధానంలో ప్రారంభమైన ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పతక ప్రారంభోత్సవానికి జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై వీక్షించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఈ పథకాలు రైతులకు ఎటువంటి ఉపయోగం లేవని సృష్టించేశారు కొత్తగా ఏ పథకం ఉన్న పథకాలకు నిధులు కలిపి చూపిస్తున్నారని విమర్శించారు, ఈ పథకానికి 24 వేల కోట్ల రూపాయలు కేటాయింపు ఉందని, చెప్తున్నారు కానీ అది కొత్తగా కేటాయించింది కాదు అని అన్నారు ప్రధానమంత్రి కిసాన్ యోజన పేరుతో ఇప్పటివరకు 3 లక్షల కోట్ల రూపాయలు ఇచ్చారని కేంద్రం చెబుతున్న రైతుల జీవితాల్లో మార్పు మాత్రం రాలేదు అన్నారు, ఒక తెలంగాణ




మాత్రమే దేశంలో రైతు కోసం రైతు బంధు పథకం ప్రకటించిందని 72 లక్షల మంది, రైతులు ఖాతాలకు నేరుగా జమ చేసిందని, ఆ ఘనత మన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, కె దక్కుతుందని అది టిఆర్ఎస్ పార్టీ ఘనత అని గర్వంగా చెప్తున్న అన్నారు, రైతు సంక్షేమం అంటే మాటల్లో కాదు చేతుల్లో చూపించే నాయకుడు కెసిఆర్ అని అన్నారు, ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల రైతుల అభివృద్ధికై దృష్టి సారించాలని అన్నారు ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు దక్కకుండా అగ్రకులాలు చేస్తున్న కుట్రలను బీసీలు తిప్పికొట్టాలి



**- తాటిపాముల వెంకట్రాములు**

హనుమకొండ, అక్టోబర్ 11 ,మేజర్ న్యూస్ సూర్య : స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యా ఉద్యోగ రంగాల్లో 42శాతం రిజర్వేషన్లు చట్టాన్ని ఆమోదించకుండా మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యహరించడం వల్లనే రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల ప్రక్రియలో అనేక ఆటంకాలు కలుగుతున్నాయనీ వెంకట్రాములు అన్నారు.వరంగల్ పోచమైదాన్ లో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వెంకట్రాములు జిల్లా ప్రధానకార్యదర్శి చింతకింది కుమారస్వామితో కలిసి మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు.రాణి రుద్రమదేవి సెంటర్లో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కుమారస్వామిని మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన చట్టాన్ని గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపినప్పటికీ బీసీ చట్టాన్ని 9వ షెడ్యూల్లో చేర్చి ఆమోదించవలసిన బీసీ ప్రధాన మంత్రిని అంటున్న మోడీ బీసీల ఎడల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగానే తెలంగాణలో బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా పోతున్నాయ న్నారు. బీసీల రిజర్వేషన్లు అమలు జరగాలంటే తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడం ఒక్కటే మార్గమని, ఎందరో న్యాయకోవిదులు నిపుణులు చెప్పుతున్నా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్డినెన్స్ అని ఒకసారి జీవో అని ఒకసారి కాలయాపన చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల జీవో మీదా అగ్రకులాలు న్యాయస్థానాలకు వెళ్ళే అవకాశాలు కల్పించేలా వ్యవహారించడం మంచిది కాదన్నారు. ఇప్పటికైనా బీసీ రిజర్వేషన్లు సాధించడానికి అన్ని రాజకీయ పార్టీలను బీసీ సంఘాలను కలుపుకొని ఐక్య కార్యాచరణ ద్వారా బలమైన ఉద్యమాన్ని నిర్మించి మోడీ ప్రభుత్వం బీసీ చట్టాన్ని 9వ షెడ్యూల్ లో చేర్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ మోకా తప్పితే బీసీలు ఆగమై పోతారు కాబట్టి అన్ని రాజకీయ పార్టీల వెనుకాల ఉన్న బీసీలంతా రాజకీయాలకు అతీతంగా ఎక్కడికక్కడ జేఏసీలుగా ఏర్పడి బీసీ రిజర్వేషన్లను సాధించుకోవాలని అన్నారు.కోర్టులో గెలిచామనీ రెడ్లు టపాసులు కాల్చుకొంటు న్నారన న్నారు.ఇందుకు నిరసనగా హైకోర్టులో బుట్టెంగారి మాధవరెడ్డి వేసిన కేసు ప్రతులను దగ్ధం చేస్తూ ఇదీ బీసీలంతా గమనించాల న్నారు.బీసీలను రోడ్లు ఎక్కేలా చేస్తున్న అగ్రకులాలు జరగబోయే పరిణామాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బొట్ల శ్రీనివాస్ , జిల్లా నాయకులు పరికరాల రమేష్ ,గంగాధరీ జగదీష్ ,,ఓదెల భద్రయ్య ఎల్ రామకృష్ణ,చంద్రశేఖర్ సయ్యద్ యాకూబ్ ,ఎండి సద్దాం హుస్సేన్,ఎండి షఫీ లావుద్య దస్రూ , తదితరులు పాల్గొన్నారు



# పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

**– ఆత్మకూరు మండల వైద్యాధికారి డాక్టర్ కె.స్పందన**



ఆత్మకూరు అక్టోబర్ 11, మేజర్ న్యూస్ (సూర్య): పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆత్మకూరు మండల వైద్య అధికారి డాక్టర్ కే .స్పందన తెలియజేశారు. ఈనెల 12న 5 సంవత్సరాల లోపు పిల్లలకు విధి గా పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఆత్మకూరు ప్రాథమిక హెల్త్ సెంటర్ పరిధిలోని 19 బూతులను ఏర్పాటు చేశామని, ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలియో చుక్కలు వేస్తారని అన్నారు. మరే కారణం చేత పోలియో చుక్కలు వేయించలేకపోతే 13, 14, 15 తేదీలలో ఇంటింటికి వైద్య సిబ్బంది వచ్చి పోలిచుక్కలు వేస్తారని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్‌ను శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే





హనుమకొండ టౌన్, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్ పార్టీ సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా హన్మకొండ జిల్లా హరిత కాకతీయకు విచ్చేసిన ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. వరంగల్, హన్మకొండ జిల్లాల నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నియామక ప్రక్రియలో భాగంగా అబ్జర్వర్ రెండు రోజుల పాటు నాయకులు, కార్యకర్తలతో సమావేశమై అభిప్రాయ సేకరణ చేపడతారని తెలిపారు. నేడు ఉదయం 11:00 గంటల నుంచి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

# నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్న సోదా రామకృష్ణ



పరకాల, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ సూర్య : పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి తల్లి రంగమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా విషయం తెలియడంతో శనివారం వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అంతిమయాత్రలో పాల్గొన్న పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ, మాజీ కౌన్సిలర్స్ పంచగిరి జయమ్మ, నల్లెల్ల అనిల్ కుమార్, ఏకు రాజు, అడప రాము పాల్గొన్నారు.